ది క్రైమ్ మిర్రర్ ®
Voice of Anti Corruption
15 ANNIVERSARY
హైదరాబాద్
17-4-2025
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:15
సంచిక: 12
PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

## వైసీపీపై విజయసాయి





# పగ!

**లిక్కర్ స్కామ్‌లో సాయిరెడ్డికి సిట్ నోటీసులు**

**ఈనెల 18న విజయవాడ ఆఫీసులో విచారణ**

**గతంలో కాకినాడ లిక్కర్ స్కామ్‌లో సాయిరెడ్డిని విచారించిన సిట్**

- స్కామ్ కర్త, కర్మ, క్రియ కసిరెడ్డేనని తేల్చిచెప్పిన విజయసాయి
- ఇంకా చాలా పేర్లు బయటపెడతానని అప్పట్లో హెచ్చరికలు
- ఇప్పుడు మళ్లీ విచారణకు హాజరుకాబోతున్న సాయిరెడ్డి
- వైసీపీపై పగతో రగిలిపోతున్న విజయసాయిరెడ్డి
- ఇప్పుడు ఎవరెవరి పేర్లు బయటపెడతారోనని ఉత్కంఠ
- సిట్‌తో తనే నోటీసులు ఇప్పించుకున్నారోమోనని అనుమానాలు
- కొందరు వైసీపీ కీలక నేతలను ఇరికించే ఛాన్స్
- జగన్ పార్టీ నేతల్లో మొదలైన టెన్షన్



విజయసాయిరెడ్డి ఎదురుచూసిన సమయం వచ్చేసిందా? వైసీపీలో తనను బాధపెట్టిన వారిపై రివెంజ్‌కు సిద్ధమయ్యారా? ఏపీ లిక్కర్ స్కామ్‌లో సాయిరెడ్డి సాక్షిగా మారబోతున్నారా? విచారణకు రావాలంటూ విజయసాయిరెడ్డికి సిట్ ఇచ్చిన నోటీసులపై ప్రస్తుతం ఏపీలో ఉత్కంఠ నెలకొంది. విచారణలో ఆయన ఏం చెప్తారు? ఎవరెవరి పేర్లు బయటపెడతారోనన్న టెన్షన్ వైసీపీలో మొదలైపోయింది.

క్రైమ్ మిర్రర్, అమరావతి బ్యూరో

మిగతా 2లో



# కార్పొరేట్ స్థాయిలో సీఎల్పీ భేటీ

**ఇటు నుంచి ముగ్గురు ఆబ్సెంట్**

**అటు నుంచి ముగ్గురు ప్రజెంట్!**

**ఆబ్సెంట్ అయిన ఆ ముగ్గురూ మంత్రి పదవి ఆశావహులే.**



క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో

సీఎల్పీ సమావేశానికి మొత్తం 65 మంది ఎమ్మెల్యేలు హాజరు కావాల్సి ఉండగా, 62 మంది మాత్రమే వచ్చారు. కాంగ్రెస్ నుంచి మంత్రి పదవిని ఆశిస్తున్న ఆ ముగ్గురు రాలేదు.. మరోవైపు కాంగ్రెస్ లో చేరిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేల్లో ఆ ముగ్గురు వచ్చినట్టు ప్రచారం జరుగుతున్నది.మహాత్మా గాంధీ సిద్ధాంతాలను అనుసరించి నడుచుకుంటామని ఖద్దరు టోపీలు పెట్టుకుని ఎన్నికల సమయంలో ప్రచారం చేసే కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్పొరేట్ అవలక్షణాలు అంటుకున్నాయేమో! సీఎల్పీ సమావేశం నిర్వహించడానికి నగరంలో ఎన్నో ఫంక్షన్ హాళ్లు ఉండగా, శంషాబాద్ ఎయిర్ పోర్టు సిటీలోని నోవాటెల్ ఫైవ్ స్టార్ హోటల్‌లో నిర్వహించడం కార్యకర్తల్లో చర్చకు దారి తీసింది.

2లో

## వక్ఫ్ రాజ్యాంగ బద్ధతపై సుప్రీం విచారణ

**స్టే ఇవ్వడానికి సుప్రీం ధర్మాసనం నిరాకరణ**

**విచారణ నేటికి వాయిదా వేసిన ధర్మాసనం**



**న్యూఢిల్లీ, (క్రైమ్ మిర్రర్):** వక్ఫ్ సవరణ చట్టం–2025 రాజ్యాంగబద్ధతను సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో దాఖలైన పిటిషన్లపై బుధవారం విచారణ జరిగింది. వక్ఫ్ చట్టంపై స్టే విధించేందుకు సుప్రీం నిరాకరించింది. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని ముగ్గురుసభ్యుల ధర్మాసనం వాటిని విచారించింది. వక్ఫ్ చట్టరూపాన్ని ఆర్టికల్ 26 నిరోధించదని, ఆ రాజ్యాంగ నిబంధన సార్వత్రికమైందని ధర్మాసనం వ్యాఖ్యానించింది. అందరికీ వర్తించే ఈ నిబంధన లౌకికమైన స్వభాన్ని కలిగిఉందని చెప్పింది. అలాగే కేంద్రానికి పలు ప్రశ్నలు సంధించింది. ఈ మేరకు నోటీసులు జారీచేసింది. వందల ఏళ్లనాటి ఆస్తులకు పత్రాలు ఎక్కడినుంచి వస్తాయని ప్రశ్నించింది. వక్ఫ్ చట్టంపై ఆందోళనల్లో హింస చోటుచేసుకోవడం బాధాకరమని వ్యాఖ్యానించింది. పిటిషనర్ల తరఫు న్యాయవాది కపిల్ సిబల్ అత్యున్నత న్యాయస్థానంలో వాదనలు వినిపించారు. ఈ చట్టం జాతీయస్థాయి పరిణామాలను కలిగి ఉందని, ఈ పిటిషన్లను హైకోర్టుకు రిఫర్ చేయొద్దని మరో సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వి కోరారు. వక్ఫ్ బై యూజర్ అనేది ఎప్పటినుంచో అమల్లో ఉన్న పద్ధతి అని మరో న్యాయవాది హుజేఫా అహ్మదీ వెల్లడించారు. మరోపక్క.. ప్రభుత్వం ఏర్పాటు– చేసిన సంయుక్త పార్లమెంటరీ కమిటీ వక్ఫ్ బిల్లుపై విస్తృత చర్చ జరిపిందని కేంద్రం కోర్టుకు వెల్లడించింది.

- మిగతా 2వ పేజీలో



## జపాన్ చేరుకున్న సిఎం రేవంత్

2లో

## సుప్రీం తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టు

**కాంగ్రెస్ పర్యావరణ విధ్వంసాన్ని గుర్తించిన ధర్మాసనం**

**మాజీమంత్రి హరీష్ రావు వెల్లడి**

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** కంచ గచ్చిబౌలి భూముల విషయంలో

3లో



## భూభారతితో సమస్యలకు చెల్లుచీటి

**రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** తెలంగాణలో పలు రకాల భూ సమస్యలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. ఈ క్రమంలో రానున్న రోజుల్లో అనేక భూ సమస్యలకు పరిష్కారం లభించనుందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకొస్తున్న భూ భారతి చట్టం, భూముల సమస్యలను పరిష్కారానికి ఒక మంచి అవకాశమని మంత్రి తెలిపారు.

2లో

## తెలంగాణలో రాగల మూడ్రోజులు వర్షాలు

**ఈదురుగాలులతో వానలు పడే అవకాశం**



- మిగతా 3వ పేజీలో

3లో

## దేశాన్ని లూటీ చేసిన నెహ్రూ కుటుంబం

**దేశాన్ని అవినీతమయంగా చేశారు**

**కాంగ్రెస్ హయాంలోనే నేషనల్ హెరాల్డ్ కేసు**

**కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మండిపాటు**



న్యూఢిల్లీ,ఏప్రిల్16(ఆర్ఎన్ఎ): నెహ్రూ కుటుంబం దేశాన్ని లూటీ చేసిందని.. అంతేకానీ.. దేశానికి ఆ కుటుంబం

- మిగతా 2వ పేజీలో

## రాష్ట్రాన్ని నిలబెట్టండి.. దేశం నిలబడుతుంది

**ఆర్థిక పరిస్థితి దృష్ట్యా ప్రత్యేక దృష్టి సారించండి**

**గత ప్రభుత్వం చేసిన నిర్వాకం వల్ల అప్పుల కుప్ప**

**అభివృద్ధి చేసుకుంటూనే ముందుకు సాగుతున్నాం**

**అమరావతి, పోలవరం, బనకచర్లపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్**

**16వ ఆర్థిక సంఘం ప్రతినిధులతో చంద్రబాబు భేటీ**




# కార్పొరేట్ స్థాయిలో సీఎల్పీ భేటీ

(మొదటి పేజీ తరువాయి)

సీఎల్పీ సమావేశానికి మొత్తం 65 మంది ఎమ్మెల్యేలు హాజరు కావాల్సి ఉండగా, 62 మంది మాత్రమే వచ్చారు. కాంగ్రెస్ నుంచి మంత్రి పదవిని ఆశిస్తున్న ఆ ముగ్గురు రాలేదు.. మరోవైపు కాంగ్రెస్ లో చేరిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేల్లో ఆ ముగ్గురు వచ్చినట్టు ప్రచారం జరుగుతున్నది.మహాత్మా గాంధీ సిద్ధాంతాలను అనుసరించి నడుచుకుంటామని ఖద్దరు టోపీలు పెట్టుకుని ఎన్నికల సమయంలో ప్రచారం చేసే కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్పొరేట్ అవలక్షణాలు అంటుకున్నాయేమో! సీఎల్పీ సమావేశం నిర్వహించడానికి నగరంలో ఎన్నో ఫంక్షన్ హాళ్లు ఉండగా, శంషాబాద్ ఎయిర్ పోర్టు సిటీలోని నోవాటెల్ ఫైవ్ స్టార్ హోటల్‌లో నిర్వహించడం కార్యకర్తల్లో చర్చకు దారి తీసింది. ఇప్పటికే అంబేద్కర్ పేరిట కట్టిన సచివాలయానికి రాకుండా ఇంటి నుంచి, పోలీసు కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి ముఖ్యమంత్రి అధికారిక సమీక్షలు నిర్వహిస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. దానికి తాజా సీఎల్పీ భేటీ నిర్వహించిన స్థలం మరో విమర్శకు తావిస్తున్నది. నోవాటెల్ హోటల్‌లో ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి అధ్యక్షతన కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ (సీఎల్పీ) సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశానికి పీసీసీ అధ్యక్షుడు బి.మహేష్ కుమార్ గౌడ్, డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క, ఎమ్మెల్యేలు హాజరు అయ్యారు. కార్పొరేట్ కంపెనీలు నిర్వహించినట్లుగా సమావేశం నిర్వహించడం గాంధీ సిద్ధాంతాలకు పూర్తి విరుద్ధంగా కనిపిస్తుందనే అభిప్రాయం రాజకీయ పరిశీలకుల్లో వ్యక్తమవుతుంది. హైదరాబాద్‌లో ఎన్నో ఫంక్షన్ హాళ్లలో సీఎల్పీ సమావేశం నిర్వహించుకునే వెసులుబాటు ఉన్నా నోవాటెల్ ను ఎంపిక చేసుకోవడమే ఇందుకు కారణంగా కనిపిస్తోంది. అంతే కాదు సీఎల్పీ సమావేశాన్ని నాంపల్లి లోని గాంధీ భవన్ లో కూడా నిర్వహించుకునే అవకాశం ఉంది. సమావేశం ముగిసిన తరువాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వినియోగించిన లిఫ్టులో అకస్మాత్తుగా సాంకేతిక సమస్య తలెత్తింది. 8 మంది మాత్రమే వెళ్లాల్సి ఉండగా, 13 మంది ఎక్కడంతో లిఫ్టు మొరాయించింది. వెంటనే భద్రతా సిబ్బంది అప్రమత్తమై ముఖ్యమంత్రిని బయటకు తీసుకువచ్చి వేరే లిఫ్టులో కిందకు పంపించడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

**ముగ్గురు ఎమ్మెల్యేల డుమ్మా**



**హాజరైన ముగ్గురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు!**

బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లోకి వెళ్లిన ఎమ్మెల్యేలపై సుప్రీంకోర్టులో కేసు నడుస్తోంది. వాదోపవాదాలు పూర్తయ్యాయి. నేడో రేపో సుప్రీంకోర్టు ధర్మాసనం తుదితీర్పు ఇవ్వనున్నది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లోకి వచ్చిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎం. సంజయ్, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సీఎల్పీ భేటీకి హాజరయ్యారని కాంగ్రెస్ శ్రేణులు చెబుతుండడం ఇక్కడ విశేషం.

సీఎల్పీ సమావేశానికి మొత్తం 65 ఎమ్మెల్యేలు హాజరు కావాల్సి ఉండగా, 62 మంది మాత్రమే వచ్చారు. విదేశీ పర్యటనలో ఉండటంతో మునుగోడు ఎమ్మెల్యే కే. రాజగోపాల్ రెడ్డి రాలేకపోయారు. అదిలాబాద్ జిల్లాకే చెందిన చెన్నూరు ఎమ్మెల్యే జి.వివేక్ వెంకటస్వామి, మంచిర్యాల ఎమ్మెల్యే కె.ప్రేమ్ సాగర్ రావు హాజరుకాలేదు. వీరిద్దరూ వ్యక్తిగత పనులతో రాలేదా? లేక అలకబూనారా? అన్నది తెలియరాలేదు. ఏదైతేనేం ఈ ముగ్గురు కూడా మంత్రి పదవి ఆశావహులే కావడం ఇక్కడ గమనార్హం.కాగా తనకు మంత్రి పదవి రాకుండా సీనియర్ నాయకుడు కే. జానారెడ్డి అడ్డుపడుతున్నారని, ధృతరాష్టుడి వలే ప్రవర్తిస్తున్నారని రాజగోపాల్ రెడ్డి చౌటుప్పల్, చండూరు సమావేశాల్లో తీవ్రంగా విమర్శలు గుప్పించారు. ఈ సమావేశంలో పాల్గొన్న భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని అన్నారు. తనకు పదవి ఇవ్వడం లేదంటూ వివేక్ వెంకటస్వామి కినుకతో ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి తనవంతు కృషి చేశానని, మంత్రి పదవి ఇస్తానని హామీ ఇచ్చి అమలు చేయడం లేదని ఆయన అంతర్గతంగా సన్నిహితుల వద్ద వాపోతున్నారని సమాచారం. ఆదిలాబాద్ జిల్లాలో పార్టీని పట్టుకుని పనిచేస్తున్న తనకు మంత్రి పదవి ఇవ్వాల్సిందేనని ప్రేమ్‌సాగర్‌రావు అల్టిమేటం ఇచ్చారు. తనకు మంత్రి పదవి రాకపోతే దేనికైనా సిద్ధమేనని ఢిల్లీ పెద్దలను హెచ్చరించారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇతర పార్టీల నుంచి గెలిచిన వారికి పదవులు ఇస్తారా అని పరోక్షంగా వినోద్, వివేక్ బ్రదర్స్ ను విమర్శించారు. రంగారెడ్డి జిల్లాలో జరిగిన ఒక సమావేశంలో స్థానిక ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి మంత్రి హోదా ఇవ్వాలని కోరారు. తనకు మంత్రి పదవి ఇవ్వకుంటే రాజీనామా కూడా చేస్తానని రంగారెడ్డి భీష్మించుకు కూర్చున్నాడు.

ఎంపీ చామలకు తలంటిన రేవంత్ రెడ్డి?


మంగళవారం జరిగిన సీఎల్పీ భేటీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, భువనగరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డిని తలంటారని తెలుస్తుంది. 'రోజుకొకరిని మంత్రిగా నువ్వే ప్రకటిస్తున్నావు.. ఇది మంచి పద్ధతి కాదు' అంటూ మందలించారని సమాచారం. మంత్రివర్గ విస్తరణపై ఢిల్లీలోని పార్టీ పెద్దలు ఇప్పటికే నిర్ణయం తీసుకున్నారని, మంత్రులుగా ఎవరిని ఎంపిక చేయాలన్నది వారే చూసుకుంటారని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. మంత్రివర్గంలోకి కే రాజగోపాల్ రెడ్డి, మల్ రెడ్డి రంగారెడ్డిని తీసుకోవాలని బహిరంగంగా చామల కిరణ్ సూచించడం రేవంత్ రెడ్డికి నచ్చకపోవడంతో సీఎల్పీ భేటీలో మందలించారని తెలుస్తున్నది. ఇలాంటి గీత దాటే వ్యాఖ్యలను ముందుముందు కట్టడి చేసేందుకే మిగతా నాయకులకు అర్థమయ్యేలా సీఎం హెచ్చరిక చేశారని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడితే లాభం కన్నా నష్టం ఎక్కువగా ఉంటుందని రేవంత్ రెడ్డి హెచ్చరించారు. మంత్రివర్గ విస్తరణపై ఎవరేమి మాట్లాడినా ప్రయోజనం ఉండదని, పార్టీ పెద్దల నిర్ణయమే శిరోధార్యమన్నారు. పార్టీకి ఇబ్బందులు కలిగిస్తే మీరు ఇబ్బందులు ఎదుర్కొంటారన్నారు. ఈ సమావేశంలో పలువురు ఎమ్మెల్యేల పనితీరుపై సీఎం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారని సమాచారం.

# వైసీపీపై విజయసాయి పగ!

(మొదటి పేజీ తరువాయి)

ఏపీ లిక్కర్ స్కామ్‌లో విజయసాయిరెడ్డికి సిట్ నోటీసులు ఇచ్చింది. ఈనెల 18న విజయవాడలోని సిట్ ఆఫీసులో విచారణకు హాజరుకావాలని ఆదేశించింది. అయితే ఈ విచారణను విజయసాయిరెడ్డి తనకు అనుకూలంగా మార్చుకోవాలని అనుకుంటున్నట్టు సమాచారం. స్కామ్‌లో సాక్షిగా మారి తనకు తెలిసిన వారి పేర్లు చెప్పేయాలని ఆయన భావిస్తున్నట్టు తెలుస్తోంది. అదే జరిగితే వైసీపీ ఇరుకున పడటం ఖాయం. గతంలో కాకినాడ లిక్కర్ స్కామ్‌లో విచారణకు హాజరైన విజయసాయిరెడ్డి, ఈ స్కామ్‌కు కర్త, కర్మ అన్నీ రాజ్ కసిరెడ్డేనని చెప్పేశారు. అంతేకాదు భవిష్యత్‌లో ఇంకా చాలా విషయాలు బయటపెడతానని హెచ్చరించారు. విజయసాయిరెడ్డి బయట పెట్టడం వల్లే కసిరెడ్డి చుట్టూ ఉచ్చుబిగిసింది. ప్రస్తుతం కసిరెడ్డి అజ్ఞాతంలో ఉన్నారు. ఆయన కోసం ఏపీ పోలీసులు గాలిస్తున్నారు. హైదరాబాద్‌లోని ఆయన ఇళ్లు, ఆఫీసులు, స్నేహితులు, సన్నిహితుల ఇళ్లలోనూ తనిఖీలు చేశారు.గత విచారణలో కసిరెడ్డి పేరు చెప్పడమే కాకుండా భవిష్యత్‌లో చాలా విషయాలు బయటపెడతానన్న విజయసాయిరెడ్డి వ్యాఖ్యలు ఇప్పుడు కొందరు వైసీపీ నేతల గుండెల్లో రైళ్లు పరిగెట్టిస్తున్నాయి. ఈనెల 18న సిట్ విచారణకు హాజరవుతున్న విజయసాయిరెడ్డి ఏం వివరాలు ఇస్తారు? ఇంకా ఎవరెవరి పేర్లు బయటపెడతారన్న ఆందోళనలో ఉంది జగన్ పార్టీలోని కీలక నేతలకు. అంతేకాదు విజయసాయిరెడ్డికి సిట్ నోటీసులు ఇచ్చారా? వైసీపీలోని కొందరు నేతలను ఇరికించేందుకు ఆయనే నోటీసులు ఇప్పించుకున్నారా? అన్న చర్చ కూడా నడుస్తోంది. ఈ వ్యవహారాలన్నీ చూస్తుంటే లిక్కర్ స్కామ్ మొత్తం వైసీపీ మెడకు గట్టిగానే చుట్టుకోబోతున్నట్లు అర్థమవుతోందన్నంటున్నారు విశ్లేషకులు.

# రాష్ట్రాన్ని నిలబెట్టండి..దేశం నిలబడుతుంది



అమరావతి,ఏప్రిల్16(ఆర్ఎన్ఎ): రాష్ట్ర పునర్నిర్మాణానికి అండగా నిలవాలని 16వ ఫైనాన్స్ కమిషన్ చైర్మన్, సభ్యులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కోరారు. ఈరోజు చేసే ప్రతి సాయం అది భారత్‌ను నిలబెడుతుందని అన్నారు. రాష్ట్రాన్ని ప్రత్యేకంగా చూసి ఆర్థిక సాయం అందించాలని... స్వర్ణాంధ్ర 2047 ప్రణాళికకు ఊతం ఇవ్వాలన్నారు. బుధవారం సచివాలయంలో ఆర్థిక సంఘం సభ్యులతో సీఎం సమావేశమయ్యారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యటనకు వచ్చిన 16వ ఆర్థిక సంఘం అధికారులకు సచివాలయం మొదటి బ్లాక్ వద్ద సీఎం చంద్రబాబు స్వయంగా స్వాగతం పలికారు. ఇక, సచివాలయంలోని మొదటి బ్లాక్ లో ప్రభుత్వం ఏర్పాటు- చేసిన ఫోటో ఎగ్జిబిషన్ ను ఆర్థిక సంఘం ప్రతినిధులకు ముఖ్యమంత్రి వివరించారు. రాజధాని అమరావతి నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు, పోలవరం- బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు లాంటి అంశాలపై ఎగ్జిబిషన్ ఏర్పాటు- చేశారు. రాజధాని విషయంలో రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనలు వివరిస్తూ వీడియో ప్రదర్శించి ఆర్థిక సంఘం బృందానికి వివరించారు ఈ సందర్భంగా ప్రత్యేకంగా రాష్ట్రాన్ని ఆదుకోవాలని కోరారు. నేడు మీరు సాయం చేసి నిలబెడితే... రేపు దేశం సాధించే విజయాల్లో కీలకంగా ఉంటామని చెప్పుకొచ్చారు. రాష్ట్ర పరిస్థితిని అర్థం చేసుకుని అండగా నిలవాలని 16వ ఆర్థిక సంఘాన్ని సీఎం కోరారు. గత ప్రభుత్వ హయాంలో నిలిచిపోయిన 93 కేంద్ర పథకాల్లో 72 తిరిగి ప్రారంభించామని ముఖ్యమంత్రి చెప్పారు. రాష్ట్ర పురోగతిపై ఫోటో ఎగ్జిబిషన్‌ను ఆర్థిక సంఘం ప్రతినిధులకు వివరించారు. రాజధాని విషయంలో రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనలు వివరిస్తూ వీడియో ప్రదర్శన ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వాట్సాప్ గవర్నెన్స్‌కు ఆర్థిక సంఘం ప్రశంసలు కురిపించింది. దీనిపై ప్రధానికి వివరించారా అని 16 ఆర్థిక సంఘం చైర్మన్ అరవింద్ పనగారియా ఆరా తీసినట్లు తెలుస్తోంది. ఫోటో ఎగ్జిబిషన్‌లో ప్రధానంగా పోలవరం ప్రాజెక్ట్, బనకచర్ల ప్రాజెక్ట్ అంశాలను ఉంచారు. అలాగే అమరావతి నిర్మాణంపై వీడియో ప్రజంటేషన్‌ను 16వ ఆర్థిక సంఘానికి చూపించారు. ఆపై రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రం ఏ విధంగా దిగజారింది, ఏ విధంగా రాష్ట్రానికి 16వ సంఘం సాయం చేయాల్సి ఉంది అనే విషయాన్ని సీఎం వివరించారు. అలాగే కేంద్రం ఇచ్చే సాయం మరింత పెంచేలా సిఫార్సులు చేయాలని కోరారు. రాజధాని విషయంలో రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనలను వారికి సీఎం వివరించినట్లు తెలుస్తోంది. కేంద్రం నుంచి రావాల్సిన నిధులు, అందాల్సిన ప్రత్యేక సాయం వంటి అంశాలపై కూడా ఫైనాన్స్ కమిషన్ సభ్యులకు, చైర్మన్‌కు స్పెషన్ ప్రజంటేషన్ ఇచ్చారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, అప్పులు, వడ్డీలపై 16వ ఆర్థిక సంఘానికి వివరణ ఇచ్చారు. రాష్ట్ర విభజన వల్ల వచ్చిన నష్టం.. కేంద్ర సాయంపై ప్రధానంగా సీఎం చంద్రబాబు వివరించారు... ప్రస్తుతం ఉన్న పరిస్థితిలో ఏపీని ఆర్థికంగా ఆదుకోవాల్సిన పరిస్థితిపై సీఎం చంద్రబాబు ప్రెజెంటేషన్ ఇచ్చారు.. గ్రామీణాభివృద్ధి.. పంచాయితీ రాజ్.. మున్సిపల్ శాఖలకు సంబంధించి కేంద్ర ఆర్థిక సంఘం నిధులు సిఫార్సు చేయాల్సిందిగా సీఎం కోరారు.కేంద్ర ప్రభుత్వం ప్రస్తుతం చేస్తోన్న సాయంతో కొంతముందుకు వెళుతున్నా.. గతంలో చేసిన అప్పులు, వాటికి అవుతున్న వడ్డీలతో ప్రగతి రథం ముందుకు కదలడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

# దేశాన్ని లూటీ చేసిన నెహ్రూ కుటుంబం

ఏం చేయలేదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మండిపడ్డారు. ఆ క్రమంలో దేశాన్ని అవినీతిమయంగా మార్చిన విషయం మనం చూస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే నేషనల్ హెరాల్డ్ కేసు వచ్చిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీతోపాటు- ఆ పార్టీ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలపై మంత్రి జి.కిషన్ రెడ్డి మరోసారి నిప్పులు చెరిగారు. బుధవారం న్యూఢిల్లీలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ హయాంలో బొగ్గు, హెలికాప్టర్, బోఫోర్స్ కుంభకోణాలు లాంటివి ఎన్నో జరిగాయన్నారు. ఆ క్రమంలో జరిగిన మరో పెద్ద కుంభకోణమే నేషనల్ హెరాల్డ్ అని ఆయన పేర్కొన్నారు. స్వాతంత్య్ర సమరయోధులు నేషనల్ హెరాల్డ్ స్థాపిస్తే.. దానిని దొడ్డి దారిన సోనియా, రాహుల్ గాంధీలకు చెందిన రియల్ ఎస్టేట్ కంపెనీకి తరలించారని విమర్శించారు. ఈ వ్యవహారంపై దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ధర్నా చేయడం సిగ్గు మాలిన చర్య అని ఈ సందర్భంగా ఆయన అభివర్ణించారు. 2012లో నేషనల్ హెరాల్డ్ ఆస్తులపై దర్యాప్తు జరపాలంటూ సుబ్రమణ్య స్వామి పిటిషన్ వేశారన్నారు. అందులోభాగంగా సోనియాగాంధీ, రాహుల్ గాంధీలపై ఆయన కేసు వేశారని తెలిపారు . అయినా.. కాంగ్రెస్ పార్టీ ఎందుకు ధర్నాలు చేస్తుందని ఆయన సందేహం వ్యక్తం చేశారు. వీరికి భయపడి కేసులు వెనక్కి తీసుకోవాలా? అని పార్టీని సూటిగా ఆయన ప్రశ్నించారు. ఈ వ్యవహారంపై దేశంలో అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు సైతం దర్యాప్తు జరపాలని చెప్పిందని గుర్తు చేశారు. చేసిన తప్పులకు చెంపలు వేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు సోనియా, రాహుల్ గాంధీలకు ఆయన సూచించారు. ప్రజలను తప్పుదారి పట్టించడంతోపాటు ఈడి కార్యాలయాల ముందు ధర్నా చేయడం మానుకోవాలని వారికి హితవు పలికారు. కాంగ్రెస్ పార్టీ చేసిన కుంభకోణాలను ప్రజలు ఇంకా మరిచిపోలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ధర్నా చేయడమంటే ప్రజాస్వామ్యాన్ని, సుప్రీంకోర్టు, హైకోర్టును తప్పుపట్టడమేనని ఆయన అభిప్రాయపడ్డారు.ఈ కేసులు ఎందుకు వెనక్కి తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ శ్రేణులను ఆయన డిమాండ్ చేశారు. చట్టానికి వీరేమైనా చుట్టాలా అంటూ ఆయన సందేహం వ్యక్తం చేశారు. ఎందుకు ధర్నా చేస్తున్నారంటూ మండిపడ్డారు. తప్పు జరగలేదని కాంగ్రెస్ పార్టీ భూకయిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కేసు కొట్టేయాలంటూ సుప్రీంకోర్టు,హైకోర్టు ఎందుకు వెళ్ళారని ఆయన ప్రశ్నించారు. ఇలా వెళ్లడం రాజ్యాంగబద్ధమైన సంస్థలను అవహేళన చేయడమేనని పేర్కొన్నారు. సోనియా, రాహుల్ గాంధీలు దేశం కోసం చేసిన పనులు కావన్నారు. వీరు బహిరంగ అవినీతికి పాల్పడ్డారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మండిపడ్డారు. మరోవైపు నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా, రాహుల్ పేర్లను ఛార్జిషీట్‌లో ఈడీ పెట్టింది. ఈ కేసును ఏప్రిల్ 25వ తేదీన విచారణ జరపనున్నట్లు- ప్రత్యేక కోర్టు స్పష్టం చేసింది. అయితే ఇదే కేసులో ప్రియాంక గాంధీ భర్త, వ్యాపారవేత్త రాబర్ట్ వాద్రాను ఈడీ ప్రశ్నించిన కొన్ని గంటలకే సోనియా, రాహుల్ గాంధీ పేర్లను ఛార్జిషీట్‌లో ఈడీ చేర్చడం గమనార్హం.

# వక్ఫ్ రాజ్యాంగ బద్ధతపై సుప్రీం విచారణ

(మొదటి పేజీ తరువాయి)

అనంతరం కోర్టు విచారణను రేపటికి వాయిదా వేసింది. ఇటీవల పార్లమెంట్ ఆమోదం పొందిన వక్ఫ్ సవరణ చట్టం ఏప్రిల్ 8 నుంచి అమల్లోకి వచ్చింది. ఇటీవల మోదీ సర్కారు ఆమోదించిన వక్ఫ్ బిల్లు చట్టభద్ధతను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్ల పై సుప్రీం కోర్టు విచారణ ప్రారంభించింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్, జస్టిస్ కేవీ విశ్వనాథన్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ విచారణ చేపట్టింది. వక్ఫ్ బిల్లు చట్టభద్ధతను సవాల్ చేస్తూ సుప్రీం కోర్టులో 10 పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ పిటిషన్లు దాఖలు చేసిన వారిలో ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ, కాంగ్రెస్ ఎంపీ మహమ్మద్ జావేద్, టీఎంసి ఎంపీ మహువా మొయిత్ర, ఎస్పీ ఎంపీ జియా ఉర్ రెహమాన్, ఆర్జేడి ఎంపీ మనోజ్ కుమార్ ఝ, ఆప్ ఎమ్మెల్యే అమనాతుల్లా ఖాన్, మణిపూర్ ఎమ్మెల్యే షేక్ నూరుల్ హాసన్, వైసీపీ, డిఎంకె, టీవికే అధినేత విజయ్, సిపిఐ సహా కొన్ని ముస్లిం సంఘాలు ఉన్నాయి. ఇక, పిటీషనర్ల తరపున సీనియర్ న్యాయవాది కపిల్ సిబాల్ వాదనలు వినిపించారు. మరోవైపు వక్ఫ్ బోర్డు సవరణ చట్టంను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్ల విచారణకు ముందు తమ వాదనలు కూడా వినాలని పలు రాష్ట్రాలు సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలు చేశాయి. పిటిషన్లు దాఖలు చేసిన రాష్ట్రాల్లో్ అస్సాం, రాజస్థాన్, ఛత్తీస్‌ఘఢ్, ఉత్తరాఖండ్, హర్యానా, మహారాష్ట్ర ప్రభుత్వాలు ఉన్నాయి. వీరంతా ఈ చట్టాన్ని సమర్థిస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఇక, కపిల్ సిబాల్ వాదనల ప్రకారం పార్లమెంటు చట్టం ద్వారా మత విశ్వాసంలో కీలకమైన అంతర్భాగ అంశాలలో తలదూర్చారని కపిల్ సిబాల్ అత్యున్నత న్యాయంస్థానం ముందుకు తీసుకెళ్లారు. ఆర్టికల్ 25, 26లకు వ్యతిరేకంగా వక్ఫ్ సవరణ చట్టం ఉందని కపిల్ సిబాల్ అన్నారు.

## సుప్రీం తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టు

సుప్రీంకోర్టు తీర్పును మాజీ మంత్రి, సిద్దిపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు స్వాగతించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన, చేయబోతున్న పర్యావరణ విధ్వంసం ఎంత భయంకరమైందో సుప్రీం కోర్టులో జరిగిన వాదనల వల్ల ప్రపంచానికి తేటతెల్లమైంది అని హరీశ్‌రావు పేర్కొన్నారు. బాధ్యత గల ప్రభుత్వం, కావాలనే సెలవు దినాల్లో బుల్‌డోజర్లతో విధ్వంసానికి పాల్పడటంపై సుప్రీం కోర్టు చేసిన వ్యాఖ్యలు ఈ ప్రభుత్వానికి చెంపపెట్టు-. విధ్వంసం చేసిన వంద ఎకరాలను ఎలా పునరుద్ధరిస్తారో చెప్పాలని నిలదీయడం ఆహ్వానించదగ్గ పరిణామం. కంచె గచ్చిబౌలి భూములను, పర్యావరణాన్ని కబళించాలని చూసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీ- తన రిపోర్టుతో కళ్లు తెరిపించింది అని హరీశ్‌రావు తెలిపారు. అధికారం ఉంది కదా అని ఇష్టారీతిగా వ్యవహరిస్తే సభ్య సమాజం, న్యాయ వ్యవస్థ చూస్తూ ఊరుకోవని.. రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడటానికి ముందుకు వస్తాయని గతంలోనూ అనేక సార్లు నిరూపనైంది. ఈరోజు కూడా అదే జరిగింది. విధ్వంసమే విధానంగా సాగుతున్నది రేవంత్ రెడ్డి నిరంకుశ పాలన.. నాడు హైడ్రా పేరుతో ఇండ్లు కూల్చి అరాచకం. నేడు బుల్‌డోజర్లతో పర్యావరణ హననం. మాకు న్యాయస్థానాల మీద ఎంతో గౌరవం ఉంది. అందుకే బాధ్యతగా బిఆర్ఎస్ పార్టీ తరుపున సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీ-కి నివేదిక ఇచ్చాం. ఆధారాలతో సహా వాస్తవాలు వివరించాం. వృక్షో రక్షతి రక్షిత అని పెద్దలంటే, వృక్షో భక్షతి అన్నట్లు-గా తయారైన రేవంత్ రెడ్డికి బుద్ధి చెప్పేందుకు రాష్ట్ర ప్రజలందరూ ఏకం కావాలి అని హరీశ్‌రావు పిలుపునిచ్చారు.

## జపాన్ చేరుకున్న సిఎం రేవంత్

**హైదరాబాద్,(క్రైమ్ మిర్రర్):** వారం రోజుల పర్యటన నిమిత్తం తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి బృందం జపాన్ చేరుకుంది. అక్కడి భారత రాయబారి శింబు జార్జ్.. సీఎం, అధికారులకు ఆతిథ్య విందు ఇచ్చారు. టోక్యోలోని వందేళ్ల నాటి ఇండియా హౌజ్‌లో ఇచ్చిన విందులో సీఎం రేవంత్ బృందంతో పాటు- పలువురు తమిళనాడుకు చెందిన ఎంపీలు పాల్గొన్నారు. వివిధ అంశాలపై రాయబారి, తమిళ ఎంపీలతో సీఎం రేవంత్ చర్చించారు. సీఎం రేవంత్‌రెడ్డి.. గురువారం టోక్యోలోని సోనీ గ్రూప్, జపాన్ ఇంటర్నేషనల్ కో-ఆపరేషన్ ఏజెన్సీ.. జెట్రో, జపాన్ బయో ఇండస్ట్రీ అసోసియేషన్, వివిధ సంస్థలతో సమావేశం కానున్నారు. సాయంత్రం తొషిబా ఫ్యాక్టరీని రాష్ట్ర బృందం సందర్శించనుంది. ఐటీ-, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు బుధవారం రాత్రి హైదరాబాద్ నుంచి బయలుదేరి గురువారం జపాన్ చేరుకోనున్నారు.

# ఎపి కృష్ణాజలాల దోపిడీ

## చేష్టలుడిగిన రాష్ట్ర ప్రభుత్వం

## మండిపడ్డ మాజీమంత్రి జగదీశ్ రెడ్డి

**సూర్యాపేట,,(క్రైమ్ మిర్రర్):** తెలంగాణ మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి కృష్ణా నదీ జలాల వ్యవహారంపై కీలక వ్యాఖ్యలు చేశారు. నేడు ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వ నిర్లక్ష్యం, చేతకానితనాన్ని తీవ్రంగా విమర్శించారు. గత రెండు నెలలుగా తమ పార్టీ చెబుతోన్న వాదనల్ని ఇప్పుడు కృష్ణా బోర్డు కూడా సమర్థించిందని తెలిపారు. అంతేకాకుండా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇప్పటి వరకు అక్రమంగా 65 టీ-ఎంసీల నీటిని తీసుకెళ్లిందని ఆరోపించారు. ఏపీ ప్రభుత్వం నీళ్లను అక్రమంగా తరలిస్తుందన్న విషయం మేము ఎప్పటి నుంచో చెబుతున్నాం. కానీ, ఇప్పుడే కృష్ణా బోర్డు చెప్పడంతో మా మాటకు న్యాయం జరిగినట్లయ్యిందని అన్నారు. అలాగే తెలంగాణ ప్రభుత్వం ఏదో చంద్రబాబుతో

లోపాయికీ ఒప్పందం చేసుకున్నట్లుగా అనుమానం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇప్పటివరకు ఎలాంటి పైరవీలు నమోదు చేయకుండా మౌనంగా ఉండటం వెనుక కారణం ఇదే కావచ్చని మండిపడ్డారు. ఈ పరిస్థితుల వల్ల రాష్ట్రంలోని ఐదు జిల్లాల్లో తీవ్ర నీటి ఎద్దడి తలెత్తే ప్రమాదముందని హెచ్చరించారు. తాగునీటికి కూడా ఇబ్బందులు వస్తాయని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి, మంత్రులు ఈ అంశంపై ఒక్క రివ్యూకూడా చేయకపోవడాన్ని తీవ్రంగా తప్పుపట్టారు. ప్రజలు మళ్లీ పాత రోజులకు, దరిద్రాలకు వస్తున్నాయని మండిపడ్డారు. ప్రజలు మరో ఉద్యమానికి సిద్ధంగా ఉండాలని.. ఆయన ప్రజలను ఉద్యమానికి పిలుపునిచ్చారు. ఈ అంశంపై త్వరలోనే మాజీ సీఎం కేసీఆర్ కార్యచరణ ప్రకటిస్తారని, రాష్ట్ర ప్రభుత్వం జలవనరుల పరిరక్షణలో పూర్తిగా విఫలమైందని పేర్కొన్నారు.



# కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీలో ఉద్రిక్తత

## స్టేజీపైనే పరస్పరం విమర్శలు చేసుకున్న మంత్రి, వేముల

**నిజామాబాద్,(క్రైమ్ మిర్రర్):** నిజామాబాద్ జిల్లా భీంగల్ లో కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణిలో ఉద్రిక్తత నెలకొంది. స్టేజ్ పైనే మంత్రి జూపల్లి కృష్ణారావు,బీఆర్ఎస్ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ఒకరినొకరు వాగ్వాదానికి దిగారు. జూపల్లి మాట్లాడుతుండగా డౌన్ డౌన్ అంటూ బీఆర్ఎస్ కార్యకర్తలు నినాదాలు చేశారు. దీంతో కాంగ్రెస్,బీఆర్ఎస్ కార్యకర్తలు బాహాబాహీకి దిగారు. మంత్రి జూపల్లి స్టేజ్ పై కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ చేస్తుండగా తులం బంగారం ఏమైందని ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ప్రశ్నించారు. వెంటనే మంత్రి జూపల్లి కల్గజేసుకుని 10 ఏళ్లలో మీరు మూడెకరాల భూమి ఇచ్చారా?. నిరుద్యోగ భృతి ఇచ్చారా? గతంలో చేసిన ముఖ్యమంత్రుల అప్పు,10 ఎళ్లలో కేసీఆర్ చేసిన అప్పు సమానం. మేము వచ్చి 16 నెలలే అయింది ఇచ్చిన హామీలు అన్ని అమలు చేస్తాం అని మంత్రి జూపల్లి బదులిచ్చారు. దీంతో ఇరువురి మధ్య వాగ్వాదం తలెత్తడంతో కాంగ్రెస్, బీఆర్ఎస్ వర్గాలు బాహాబాహికి దిగారు. పోలీసులు కల్గజేసుకుని ఇరు వర్గాలను చెదరగొట్టారు. తోపులాట జరగడంతో ఉద్రిక్తత నెలకొంది. దీంతో పోలీసులు స్వల్ప లాఠీచార్జ్ చేయడంతో పలువురికి స్వల్ప గాయాలయ్యాయి.

# గ్రూప్-1 పరీక్షలో భారీ స్కామ్

## సిబిఐ విచారణ జరిపించాలి: పాడి డిమాండ్

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** గ్రూప్-1 పరీక్షలో భారీ స్కామ్ జరిగిందని బీఆర్ఎస్ నేత, హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. మొత్తం 21,093 మంది మెయిన్స్ పరీక్ష రాస్తే.. 21,103 మందికి ఫలితాలు ఎలా ఇచ్చారని అన్నారు. ఆ 10 మంది అదనంగా ఎలా వచ్చారని ప్రశ్నించారు. పరీక్ష రాసిన వాళ్ళకంటే ఎక్కువ మందికి రిజల్ట్ ఇస్తారని నిలదీశారు. ఉర్దూ మీడియంలో మొదటగా 9 మంది అని చెప్పి.. తర్వాత 10 అంటున్నారు.. ఒక్కరు ఎలా పెరిగారని క్వశ్చన్ చేశారు. యూపీఎస్సీలో ప్రిలిమ్స్‌కు, మెయిన్స్ కు ఒకేటే హాట్ టికెట్ ఉంటుందని.. మరీ ఇక్కడ ప్రిలిమ్స్, మెయిన్స్‌కు ఎందుకు వేర్వేరుగా హాల్ టికెట్ నెంబర్లు ఇచ్చారన్నారు. కమిషన్లు తీసుకోని ఫలితాలు ఇచ్చారని ఆరోపించారు. 438 సిరీస్‌లో ఉన్న వారందరికీ ఒకే మార్కులు ఎలా వస్తాయన్నారు. కాంగ్రెస్ నేత రాములు నాయక్ కోడలికి మల్టీ జోన్‌లో ఫస్ట్ ర్యాంక్ వచ్చింది. తన కోడలు పరీక్షల కోసం 18 గంటలు చదివిందని రాములు నాయక్ చెప్పారు. ఆయన కోడలు మాత్రం రోజు 5 గంటలు చదివానని చెప్పింది. ఇద్దరిలో ఎవరు చెప్పేది నిజమని ప్రశ్నించారు. కోటి ఉమెన్స్ కాలేజ్‌లో అమ్మాయిలు మాత్రమే పరీక్షా రాశారని.. ఈ సెంటర్లో పక్కా స్కామ్ జరిగిందని ఆరోపించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం అన్ని విభాగాల్లో ఫెయిల్ అయ్యిందని.. స్కాములు చేస్తోందని అన్నారు.

# 15మందితో గద్దర్ అవార్డుల జ్యూరీ కమిటీ

## ఛైర్‌పర్సన్‌గా జయసుధ నియామకం



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** తెలుగు సినిమా రంగాన్ని ప్రోత్సహించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రకటించిన గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డుల జ్యూరీ కమిటీకి ఛైర్‌పర్సన్‌గా నటి జయసుధను ఎంపిక చేశారు. నంది అవార్డుల స్థానంలో గద్దర్ అవార్డులు ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు నిర్ణయం కూడా తీసుకుంది. ఈ క్రమంలో 15 మంది సభ్యులతో జ్యూరీ ఏర్పాటైంది. అవార్డుల కోసం దరఖాస్తు చేసిన నామినేషన్లను ఈ నెల 21 నుంచి జ్యూరీ పరిశీలించనుంది. జయసుధ, ఎఫ్‌డీసీ ఎండీ హరీశ్‌లతో సమావేశమైన ఎఫ్‌డీసీ ఛైర్మన్, నిర్మాత దిల్ రాజు నామినేషన్లను నిష్పక్షపాతంగా పరిశీలించాలని సూచించారు. ఎంపిక ప్రక్రియను సజావుగా పూర్తి చేయాలని కోరారు. 14 ఏళ్ల తర్వాత ప్రభుత్వం చలన చిత్ర అవార్డులను ఇస్తున్నట్టు గుర్తుచేసిన దిల్ రాజు.. ఉమ్మడి రాష్ట్రంలో కూడా చలన చిత్ర అవార్డులకు ఇంతటి స్పందన రాలేదన్నారు. గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డుల కోసం అన్ని విభాగాల్లో 1248 నామినేషన్లురాగా వ్యక్తిగత కేటగిరీలో 1172, ఫీచర్ ఫిల్మ్, చిల్డ్రన్ ఫిల్మ్స్, డాక్యుమెంటరీ, ఫిల్మ్ క్రిటిక్స్, పుస్తకాలు తదితర కేటగిరిల్లో 76 దరఖాస్తులు అందినట్టు వెల్లడించారు.

# వ్యవసాయరంగంలో ఎఐ వినియోగం

## చీడపీడలు,ప్రకృతి వైపరీత్యాల్లో రైతులకు హెచ్చరిక

## అధికారులతో సమీక్షలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** వ్యవసాయ రంగంలో ఎఐ వినియోగం చాలా అవసరమని, ఈ దిశగా ప్రభుత్వం ఆలోచన చేస్తున్నదని వ్యవసాయశాఖ మంత్రివర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. వ్యవసాయ శాఖ సెక్రటరీ రఘునందన్ రావు , డైరెక్టర్ గోపి తదితరులతో సచివాలయంలో మంత్రి సమీక్షించారు. ఈ సంవత్సరం చేపట్టబోయే వివిధ పథకాలలో సాంకేతికత వినియోగించే దిశగా వివిధ సాంకేతిక కంపెనీ ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా గౌరవ మంత్రివర్యులు మాట్లాడుతూ పంటలలో చీడపీడలను ముందుగానే గుర్తించి, రైతులను ముందుగానే అలర్ట్ ఇవ్వడం, ప్రకృతి వైపరిత్యాలు సంభవించినప్పుడు జరిగే పంటనష్టంపై త్వరితగతిన అంచనావేయడం, పంటల కొనుగోళ్లకు సంబంధించి ముందుగానే దిగుబడులు అంచనా వేయడం అదేవిధంగా నమోదైన సాగువిస్తీర్ణాలను ఉపగ్రహ ఛాయాచిత్రాల ద్వారా సరిపోల్చడం, ఇలా ప్రతీ అంశములోను ఏ.ఐ ని వాడుకొనే దిశలో తమ ప్రభుత్వం ఆలోచిస్తుందని, ఆ దిశగా సాంకేతికతను జోడించి రైతులకు మేలు చేసే సాంకేతిక కంపెనీలతో తమ ప్రభుత్వం కలిసి పనిచేస్తుందని తెలియజేశారు. అదేవిధంగా ఉపగ్రహ ఛాయాచిత్రాల డాటాను వివిధ అవసరాలకు వాడుకొనే విధంగా వ్యవసాయ మరియు ఉద్యాన విశ్వవిద్యాలయాలను కూడా భాగస్వాములను చేస్తామని తెలియజేశారు. ఈ సందర్భంగా ఈ సమావేశానికి హాజరైన ఇక్రిశాట్ మరియు అగ్రివాస్ కంపెనీ ప్రతినిధులు వివిధ రాష్ట్రాలలో సాంకేతికతను వినియోగించి వారు అమలు చేస్తున్న పథకాలను తెలియజేశారు. ముఖ్యంగా చీడ పీడలను ముందే గుర్తించి ।శస ÷ఔశసగ ÷ూష।ప ద్వారా రైతులను అప్రమత్తం చేయడం, దిగుబడుల అంచనా, సర్వేనెంబర్ వారీగా సాగైన విస్తీర్ణం, మున్నగునవి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించడం జరిగింది. ??వ్యవసాయకార్యదర్శి గారు మాట్లాడుతూ, ఆయా కంపెనీలు సాంకేతిక సామార్థం, అమలు తీరు మరియు అవసరమయ్యే నిధులు, రైతులకు కలిగే ప్రయోజనం గురించి ।షశ ÷ఔసి।-ష స।÷ఎసష సమర్పించాల్సిందిగా ఆదేశించారు. గౌరవ వ్యవసాయశాఖ మంత్రి వర్యులు మాట్లాడుతూ అన్నింటిని పరిశీలించి గౌరవ ముఖ్యమంత్రి గారి ఆమోదం మేరకు సదరు కంపెనీలతో కల్సి పనిచేసే దిశలో రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని తెలియజేశారు.

# లావణ్య ఇంటిముందు రాజ్‌తరుణ్ పేరెంట్స్ ఆందోళన

## తమ కుమారుడి ఇల్లు తమకు ఇవ్వాలని డిమాండ్

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** రాజ్ తరుణ్ లావణ్య వివాదం మళ్లీ మొదలైంది. బుధవారం రాజ్ తరుణ్ తల్లిదండ్రులు కోకాపేటలోని లావణ్య ఇంటి ముందు ఆందోళనకు దిగారు. లావణ్య ఉంటున్న ఇల్లు రాజ్ తరుణ్ ది అని.. తన కొడుకు కష్టపడి కట్టుకున్న ఇల్లు అని అన్నారు. లావణ్య తమ ఇంట్లో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతోందని ఆరోపించారు. సొంత ఇల్లు ఉండి తాము బయట ఎందుకు ఉండాలని నిలదీశారు. తాము నడవలేని స్థితిలో ఉన్నామని.. తమ ఇల్లు తమకు కావాలని న్యాయం చేయాలని కోరుతున్నారు. అయితే ఇది తన ఇల్లు అని..ఈ ఇంట్లో 15 ఏళ్లుగా ఉంటున్నానని లావణ్య చెబుతున్నారు. రాజ్ తరుణ్ తల్లిదండ్రులు 15 మందిని తీసుకొచ్చి తనపై దాడి చేయించారని లావణ్య ఆరోపిస్తున్నారు. తన ఇంటి ముందు సీసీ కెమెరాలు ధ్వంసం చేశారని చెప్పారు. ఈ విషయం కోర్టులో ఉందని..అక్కడే తేల్చుకుంటానని లావణ్య అన్నారు. ఒక్క చాన్స్ ఇస్తే కాళ్లు పట్టుకొని రాజ్ తరుణ్ ను క్షమించమని అడుగుతానని చెప్పింది. రాజ్ తరుణ్ పేరెంట్స్ కి కూడా క్షమాపణలు చెప్తానంది. మస్తాన్ సాయి తనను డ్రగ్స్ కేసులో ఇరికించాడని, చెప్పుడు మాటలు విని ఆవేశంలో రాజ్ తరుణ్ పై కేసు పెట్టానని పశ్చాత్తాపం వ్యక్తం చేసింది. మస్తాన్ రాయి తనతోపాటు- పలువురు యువతులతో అసభ్యంగా ప్రవర్తించాడని, న్యూడ్ వీడియోలు, ఫొటోలు తీసి బెదిరించాడని ఆరోపించింది. వివాదాలకు ఇక ఫుల్ స్టాప్ పెట్టాలని అనుకుంటున్నానని, తన పోరాటం ఇకపై మస్తాన్ సాయిపైనే ఉంటుందని చెప్పింది. తనను చంపేందుకు చాలా మంది కుట్రలు చేస్తున్నారని, తాను బతికి ఉంటానో.. లేదో.. కూడా తెలియదని, బతికి ఉండగానే రాజ్ తరుణ్ తనకు సారీ చెప్పేందుకు అవకాశం ఇవ్వాలని కోరింది.

# తెలంగాణలో రాగల మూడ్రోజులు

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** తెలంగాణలో మరో మూడు రోజులు వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ తెలిపింది. తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది. అదే సమయంలో రాబోయే మూడురోజుల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు రెండు నుంచి మూడు డిగ్రీలు పెరిగే ఛాన్స్ ఉందని చెప్పింది. జయశంకర్ భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లో అక్కడక్కడ గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని తెలిపింది. వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, మెదక్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో వానలు పడుతాయని తెలిపింది. కొన్ని జిల్లాల్లో బుధవారం ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్



వాతావరణ కేంద్రం హెచ్చరించింది. కొన్ని జిల్లాల్లో గంటకు 40 నుంచి 50 కిలోమీటర్లు, మరికొన్ని జిల్లాల్లో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని తెలిపింది. రానున్న రెండు రోజులు పలు జిల్లాల్లో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులతోపాటు- ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడే సూచనలున్నాయని పేర్కొంది. రాగల మూడు రోజులు అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది.

# కూలిస్తే కూలిపోయే ప్రభుత్వం కాదు

## మోడీకి భూములపై తప్పడు సమాచారం

## స్మితా సబర్వాల్ వ్యవహారంపై చట్టప్రకాం వెళతాం: శ్రీధర్ బాబు

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** కూలిస్తే కూలిపోయే ప్రభుత్వం కాదని, మోడీకి భూములపై తప్పుడు సమాచారం ఇచ్చారని, స్మితా సబర్వాల్ వ్యవహారంపై చట్టప్రకాం వెళతామని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో సుప్రీంకోర్టు ఆదేశాలను తప్పకుండా పాటిస్తామని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. కంచ గచ్చిబౌలి భూములు ప్రభుత్వానివేనని సుప్రీంకోర్టే చెప్పిందన్నారు. గతంలోనే తాము సుప్రీం ఆదేశాలకు కట్టుబడి ఉంటామని చెప్పామన్నారు. అయితే ఈ విషయంలో విపక్ష బిఆర్ఎస్, బిజెపిలు అనవసర రాద్ధాంతం చేస్తున్నాయని అన్నారు. బుధవారం ఆయన మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. రాష్ట్ర భాజపా నేతలు ఇచ్చిన తప్పుడు సమాచారంతోనే ఈ భూములపై ప్రధాని మోదీ మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిర్వీర్యం చేయాలని కుట్రలు చేస్తున్నారు. కూలగొడితే కూలిపోయే ప్రభుత్వం కాదు మాదని శ్రీధర్‌బాబు అన్నారు.నకిలీ వీడియోస్, ఫొటోలు అన్ని వ్యవస్థలను ప్రభావితం చేస్తున్నాయి. భూముల విషయం కోర్టుల పరిధిలో ఉన్నందున ఏమీ మాట్లాడలేం అన్నారు. ఐఏఎస్ అధికారిణి స్మితా సబర్వాల్ చేసిన పోస్టుపై చట్టప్రకారం ముందుకు వెళ్తామన్నారు. నెమళ్లు జనావాసాల్లోకి రావడం సర్వసాధారణం. ఆ భూముల్లో కూడా ఇలాగే వచ్చాయి అన్నారు. భాజపా, భారాస కలిసే కుట్ర పన్నుతున్నట్లు భావిస్తున్నాం.

# అడవుల తరహాలోనే గచ్చీబౌలి భూములు

## నివేదిక ఇచ్చిన కేంద్ర సాధికారిక కమిటీ

**న్యూఢిల్లీ,(క్రైమ్ మిర్రర్):** తెలంగాణలో గచ్చిబౌలి భూముల విషయంలో పర్యావరణ పరిరక్షణకు అనుకూలంగా కేంద్ర సాధికారిక కమిటీ ఒక కీలక నివేదికను సమర్పించింది. ఈ నివేదికలో పలు సూచనలు, సిఫార్సులతో పాటు పర్యావరణం, అడవుల పరిరక్షణపై గాఢమైన దృష్టిని వెల్లడించింది. గచ్చిబౌలి భూముల్లో అటవీ లక్షణాలు ఉన్నట్లు ప్రాథమికంగా నిర్ధారణ చేసిన సీఈసీ, తుది నివేదిక కోసం అటవీ సర్వే అనంతరం నాలుగు వారాల గడువు కోరింది. సీఈసీ నివేదిక ప్రకారం, హైకోర్టు ఆదేశాలు ఇచ్చేవరకు గచ్చిబౌలి భూములపై ఎలాంటి కొత్త నిర్మాణాలు, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టరాదు. ఇది పర్యావరణానికి గల ప్రమాదాన్ని తక్షణమే నివారించేందుకు తీసుకున్న ప్రాథమిక చర్యగా పేర్కొనవచ్చు. అటవీ లక్షణాలు ఉన్న ప్రాంతాలను గుర్తించడంలో అటవీ శాఖ, పర్యావరణ నిపుణులు, ఐటీ-, రిమోట్ సెన్సింగ్ నిపుణులతో కూడిన కమిటీని పునఃఆయోజించాలంటూ సిఫార్సు చేసింది. అలాగే, గ్రామీణ,పట్టణ భూగతుల మధ్య స్పష్టత తీసుకురావాల్సిన అవసరాన్ని సూచించింది. తెలంగాణ స్టేట్ గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ కార్పొరేషన్ పర్యావరణ అంచనా నివేదికను ఉద్దేశపూర్వకంగా నివారించిందని సీఈసీ ఆరోపించింది. ఇది గచ్చిబౌలి భూముల అభివృద్ధిపై సరైన సమాచారం లేకుండా నిర్ణయాలు తీసుకున్నట్లు- భావించవచ్చు. దీనిపై దావాలకు సంబంధించి పూర్తి స్థాయి ఆడిట్ అవసరం అని కమిటీ స్పష్టం చేసింది. గచ్చిబౌలిలో ఉన్న జంతువులు, పక్షులు, సరస్సులు వంటి పర్యావరణ అంశాలు పరిగణనలోకి తీసుకుని ఆ ప్రాంతాన్ని పర్యావరణ రక్షిత ప్రాంతంగా ప్రకటించాలంటూ సిఫార్సు చేసింది.

# నగరంలో భారీగా డ్రగ్స్ పట్టివేత

## ఇద్దరిని అదపులోని తీసుకున్న పోలీసులు

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** భాగ్యనగరాన్ని డ్రగ్స్ మహమ్మారి వదిలిపెట్టడం లేదు. పోలీసులు ఎన్ని కఠిన చర్యలు తీసుకున్నా డ్రగ్స్ సరఫరా కొత్తదారులు వెతుక్కుంటున్నారు. మత్తుపదార్థాలు సరఫరా చేస్తూ నమోదవుతున్న కేసులు రోజురోజుకూ పెరిగిపోతున్నాయి. తాజాగా మరోసారి డ్రగ్స్ పట్టుపడడం తీవ్ర కలకలం సృష్టించింది. డ్రగ్స్ సరఫరా చేస్తున్న ఇద్దరిని ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు పట్టుకున్నారు. నిందితుల నుంచి రూ.40 లక్షల విలువైన అరకేజీ ఓజి కుష్ డ్రగ్‌ను స్వాధీనం చేసుకున్నారు. కేసుకు సంబంధించిన వివరాలను ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ జాయింట్ కమిషనర్ ఖురేషి వెల్లడించారు.డ్రగ్స్ విక్రయిస్తున్న ప్రతీక్ బట్‌తోపాటు చంద్రపాలక జయసూర్య అనే మరో వ్యక్తిని అరెస్టు చేసినట్లు- ఖురేషి తెలిపారు. నిందితుడు ప్రతీక్ బట్ ఓ సంస్థలో సూపర్ వైజర్‌గా పని చేస్తూ మత్తుపదార్థాలు అమ్ముతున్నట్లు కమిషనర్ వెల్లడించారు. గ్రాము ఓజి కుష్ డ్రగ్‌ను రూ.3వేలకు విక్రయిస్తున్నట్లు తెలిపారు. బుధవారం మధ్యాహ్నం జయసూర్యకు ప్రతీక్ డ్రగ్స్ అమ్ముతుండగా పట్టుకున్నట్లు చెప్పారు.

## ఎడిటోరియల్



# అన్నదాతను దెబ్బతీస్తున్న అకాల వర్షాలు

### దళారుల ప్రమేయంతో దక్కని మద్దతు ధరలు

### సకాలంలో ధాన్యం సేకరించలేక పోతున్న ప్రభుత్వం

తీవ్రమైన ఎండలు, ఈదురుగాలుల బీభత్సం, అకాల వర్షాలతో ఆదరబాదరగా పంటలను అమ్మేసుకునేందుకు రైతులు ఆసక్తి చూపుతున్నారు. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఏర్పడింది. ముందుచూపుతో పంట చేతికొచ్చే సమయానికే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తే రైతులు నష్టపోయే అవకాశం ఉండదు. కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోతే ప్రభుత్వం మద్దతు ధరను ప్రకటించినా..ఎలాంటి ప్రయోజ నం ఉండదని రైతులు అంటున్నారు. అన్నదాతల అవసరాలు, అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని దళారులు అందినకాడికి దండుకోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుంది. పంటల సాగు విస్తీర్ణం, దిగుబడి అంచనా అధికారులకు ముందే తెలిసినా.. ముందుచూపు లేకపోవడంతో రైతులు నష్టపోవాల్సి వస్తుంది. పంట వేసిన తర్వాత సుమారు 3, 4 నెలల పాటు సమయం ఉంటుంది. కాని ఏటా పంట కొనుగోళ్లలో జాప్యం జరుగుతూనే ఉంది. ఈ యేడు మొక్కజొన్న పంట కొనుగోళ్లపై సందిగ్ధ పరిస్థితులే కనిపిస్తున్నాయి. ప్రభుత్వం వరికి ప్రత్యామ్నాయ పంటలనే సాగు చేయాలని చెప్పడంతో జిల్లాల్లో భారీగా ఆరుతడి పంటలనే ఎక్కువగా సాగు చేశారు. ఇందులో ప్రధానంగా జొన్న, మొక్క జొన్న, శనగ, తదితర పంటలు సాగయ్యాయి. సకాలంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయక పోవడంతో అన్నదాతలు ఆందోళనకు గురవుతున్నారు. ప్రతీసారి కొనుగోళ్ల పక్రియ ఆలస్యం కావడంతో సగం పంట దళారుల పాలవుతూనే ఉంది. ఈసారి కూడా అవే పరిస్థితులు కనిపిస్తున్నాయి. సగం పంట అమ్మిన తర్వాత ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తే ప్రయోజనం ఉండదంటున్నారు. కొన్ని జిల్లాల్లో మార్క్‌ఫెడ్ అధికారులు సగం పంటలను మాత్రమే

కొనుగోలు చేసి టార్గెట్ పూర్తయ్యిందని ప్రకటించుకున్నారు. ఇలాంటి పరిస్థితులకు అవకాశం ఇవ్వకుండా ముందుచూపుతో వ్యవహరిస్తే రైతులకు మేలు జరిగే అవకాశం ఉంటుంది. ఇప్పటి వరకు కొనుగోలు పక్రియను మొదలు పెట్టకపోవడంతో మద్దతు ధర కొందరికే దక్కే అవకాశం ఉందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికే పంట నూర్పిడి చేసిన రైతులు.. బయట మార్కెట్‌లో దళారులను ఆశ్రయించి దిగుబడులను అమ్మేసుకుంటున్నారు. దళారులు ఇంటికే వచ్చి రైతులను మభ్యపెడుతూ తక్కువ ధరకే పంటను కొనుగోలు చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. గతేడాది రైతులు ఆందోళనలు, ధర్నా లు, నిరసనలు చేపట్టడంతోనే దిగొచ్చిన ప్రభుత్వం.. చివరి సమయంలో కొనుగోళ్లు చేపట్టడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. అకాల వర్షాలకు పంట దిగుబడులు తడవడంతో మద్దతుధరలో కోతలు విధించారు. చేతికొచ్చిన పంటను చేనులోనే కుప్పలుగా పోసి అకాల వర్షాల నుంచి పంటను కాపాడుకునేందుకు పడరాని పాట్లు పడాల్సి వస్తుందని చెబుతున్నారు. వాతావరణం సహకరించకుంటే దిగుబడులు చేతికొచ్చినా.. కష్టంగానే ఉంటుందని వాపోతున్నారు. ఈదురుగాలుల బీభత్సం, అకాల వర్షాలకు పంట దిగుబడులు తడిసిపోయే అవకాశం ఉందని, మరో పక్షం రోజుల్లో అకాల వర్షాలు, ఎండల తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉందని రైతులు వాపోతున్నారు. ఇకనైనా సకాలంలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నారు.



**ధాన్యం కావచ్చు...పండించిన పంటలు ఏవైనా కావచ్చు...ఏటా రైతులకు తిప్పలు తప్పడం లేదు. పాలకులు మాటలే తప్ప క్షేత్రస్థాయిలో పథకాలు అమలు కావడం లేదు. కనీస మద్దతు ధరలు ప్రకటించినా వాటిని అమలు చేయడంలో శ్రద్ధ చూపడం లేదు. తాలు పేరుతో, దడవాయి పేరుతో దోచేస్తున్నారు.**



# ధాన్యం సేకరణలో అస్పష్ట విధానం !

పంటలకు సకాలంలో రుణాలు అందడం లేదు. బ్యాంకులు కూడా పైకి చెప్పినంతగా ఉదారంగా ఉండడం లేదు. పంటరుణాలను ప్రైవేట్ వ్యక్తుల నుంచే తెచ్చుకోవాల్సి వస్తోంది. దళారులు కొన్న తరవాతే ప్రభుత్వం అధికారులు రంగప్రవేశం చేస్తారు. పంటల కోసం తెచ్చిన పెట్టుబడి అప్పులు తీర్చే తొందరలో ధాన్యాన్ని, పంటలను వచ్చిన రేటుకు, అంటే దళారుల రేటుకు అమ్ముకోక తప్పడం లేదు. ఇదంతా క్షేత్రస్తాయిలో అధికారులకు తెలుసు. మార్కెట్ కమిటీలు పెట్టినా,సహకారసంఘాలు ఉన్నా.. ధాన్యం చేతికొచ్చే సమయానికి తిప్పలు పడక తప్పడం లేదు. పంట ఏదైనా ఇదే దుస్థితి ఉంది. కొనుగోళ్ల విషయంలో ఆందోళనలు రాజకీయపార్టీల బలాబలాల ప్రదర్శనగా ఉందే తప్ప రైతులను ఆదుకునే విధానంలా ఉండడం లేదు. ఇందులో అన్ని పార్టీలు ఎవరికివారు తమవంతు రాజకీయ లాభం కోరే పాత్ర పోషిస్తూ రక్తి కట్టిస్తున్నారు. పాలకులు తమ రాజకీయ విన్యాసాలకు ప్రజలను ఎలా మోసం చేస్తారో స్పష్టంగా కనిపిస్తోంది. జానికి కేంద్రం తీరు కూడా ఏ మాత్రం సరిగా లేదు.ఇందులో ఎలాంటి అనుమానాలు లేవు. ధాన్యం కొనుగేళ్లే కాదు..అనేకానేక విషయాల్లో కేంద్రాన్ని నిలదీయాల్సిందే. రైతులు బతకడానికే కష్టపడుతున్నారు. మనలను బతికించడానికి వారు వ్యవసాయం చేస్తున్నారు. కేంద్రం పెట్రో, డీజిల్,గ్యాస్ ధరలతో మొత్తంగా అన్ని సరకుల ధరలు పెంచుతూ పోతున్నది. సామాన్యులు నానాయాతనలు పడుతున్నా పట్టించుకోవడం లేదు. అలాగే ధాన్యం ధరలను ఏటేటా పెంచడం లేదు. ఎవరికి వారు ధాన్యం ధరలు ని÷-ణయించుకునే పరిస్థితి లేదు.నిజానికి వ్యవసాయంపై జాతీయ విధానం రావాల్సిందే. ధాన్యం కొనుగోళ్లలో పారదర్శక విధానం రావాలి. వ్యవసాయ దిగుముతలను తగ్గించుకుని..ఎగుమతులను పెంచుకోవాలి. వంటనూనెలను దిగుమతిని ఆపేయాలి. దేశీయంగా పంటలకు ప్రోత్సాహం ఇవ్వాల్సిందే. ఇవన్నీ చర్చించడానికి కేంద్రంపై ఒత్తిడి తేవాలి. అన్ని రాష్ట్రాల్లో ఏకాభిప్రాయం రావాలి. కానీ అలా జగరడం లేదు. ఎవరి రాజకీయ ప్రయోజనాలు వారు చూసుకుంటున్నారే తప్ప ప్రజలను పట్టించుకోవడం లేదు. రైతుల పట్ల ఎలాంటి వివక్ష చూపడం లేదని కేంద్ర ప్రభుత్వం చెబుతున్న ధాన్యం కొనుగోళ్లు మాత్రం సజావుగా సాడం లేదు. ఇప్పుడు వడగళ్ల వానల కాలం. ధాన్యం కల్లాల్లోకి చేరకముందే తడిసి ముద్దవుతోంది. కల్లాల్లో కొన్నిసార్లు తడిసి కొట్టుకు పోతోంది. ఇదంతా దైవాధీనంగా రైతుల పరిస్థితి ఉంది. మార్కెట్లో పత్తి, మిర్చి, వరి తదితర పంటలు వచ్చినా..ట్రాక్టర్లు బారులు తీరినా సక్రమంగా అమ్ముకుని ఇంటికి చేరుతామన్న ధైర్యం రైతుల్లో ఏ రోజూ కనిపించడం లేదు. పంజాబ్‌లో ధాన్యాన్ని కొనుగోలు చేసిన తరహాలోనే దేశమంతటా ఒకే విధానాన్ని అమలు చేస్తున్నామని కేంద్రం తెలిపినా ..ఏటేటా మాత్రం ధాన్యం అమ్మకాల వ్యయహారం ప్రహసనంగా మారుతోంది. తెలంగాణలో డీసెంట్రలైజ్ ప్రొక్యూర్‌మెంట్ విధానం (డీసీపీ)లో బియ్యం సేకరిస్తున్నామని.. పంజాబ్ నుంచి నాన్ డీసీపీ విధానంలో సెంట్రల్ పూల్ ద్వారా బియ్యం సేకరించి ఇతర రాష్ట్రాలకు పంపిస్తున్నామని తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచీ నేటిదాకా ఒకే విధానం అమల్లో ఉందని కేంద్ర అధికారులు చెప్పారు. తెలంగాణ అవసరాలకు వినియోగించుకోగా మిగిలిన బియ్యాన్ని సెంట్రల్ పూల్ కింద ఎఫ్‌సీఐకి అప్పగిస్తోందని గుర్తు చేశారు. తెలంగాణతోపాటు దక్షిణ భారతదేశం నుంచి ఎఫ్‌సీఐ సేకరించే బాయిల్డ్ రైస్‌ను సెంట్రల్ పూల్ కింద కేరళ, తమిళనాడు రాష్ట్రాలకు పంపిస్తామని అధికారులు తెలిపారు. తెలంగాణ కూడా పశ్చిమ బెంగాల్, బిహార్‌లకు బాయిల్డ్ రైస్‌ను పంపుతుంది. తెలంగాణలో బాయిల్డ్ రైస్ వినియోగం లేనందున మొత్తం బియ్యాన్ని ఎఫ్‌సీఐకే పంపిస్తూ వస్తోంది. దేశంలో బాయిల్డ్ రైస్ బియ్యానికి డిమాండ్ లేకుండా పోయింది. అంతుకే రా రైస్ మాత్రమే సేకరిస్తున్నారు. నిజంగానే జాతీయ విధానం రావాలంటే అందుకు ప్రత్యామ్నాయంగా ఆయా రాష్ట్రాలను కలుపుకుని పోరాడాలి. అందుకే వరి,మిర్చి తదితరు పంటల కొనుగోళ్ల విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఏటా విమర్శల పర్వం కొనసాగుతూనే ఉంది. ధాన్యం కొనుగోలు విషయంలో ప్రభుత్వం ఒక స్పష్టమైన వైఖరి తీసుకొని.. రైతులకు భరోసా కల్పించాలి. దీనిని కడవరకు ముందుకు తీసుకుని వెళ్లాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వాలదే. పడించిన పంటలకు గిట్టుబాటు ధరలు రావాలి. అసలే వడగళ్ల సీజన్‌లో ధాన్యం తడిసినా, చేలో నష్టపోయినా తక్షణం పరిహారం అందాలి. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను వారితోనే చర్చించాలి. వారే తమ సమస్యలను వివరించగలరు. పాలకులు ఇన్నేళ్లయినా రైతుల సమస్యలపై అవగాహన కలిగి ఉండడం లేదు. ఈ విధానం పోవాలి. కేంద్ర,రాష్ట్రాలు కలసి పంటల కొనుగోళ్లపై సమగ్రంగా చర్చించాలి. రైతులకు ఏది చేస్తే లాభమో దానిని అనుసరించాలి. దానినే ఖరారు చేయాలి. అప్పుడే మార్పులు రాగలవు.

# పాఠశాల వంటగదిలో విష ప్రయోగం

### 30 మంది విద్యార్థులకు తప్పిన ముప్ప

### నిందితుడిని అరెస్ట్ చేసినట్లు ఎస్పీ వెల్లడి

ఆదిలాబాద్ జిల్లాలో దారుణం జరిగింది. ఇచ్చోడ మండలం ధర్మపురిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విష ప్రయోగం జరిగింది. విద్యార్థులు తాగే నీటి ట్యాంక్‌లో దుండగులు పురుగుల మందు కలిపారు. మధ్యాహ్న భోజన సామగ్రిపై కూడా పురుగుల మందులు చల్లారు. బుధవారం వెలుగులోకి వచ్చిన ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. పాఠశాలకు వరుసగా మూడు రోజులు సెలవులు ఉండటంతో పాఠశాలలోని వంట గదికి సిబ్బంది తాళాలు వేసుకుని వెళ్లారు. సెలవుల అనంతరం పాఠశాలకు వచ్చిన సిబ్బంది వంట చేసేందుకు పాత్రలు కడిగే సమయంలో దుర్వాసన, నురగలు వచ్చాయి. దీంతో అప్రమత్తమైన పాఠశాల హెడ్ మాస్టర్, సిబ్బంది చుట్టుపక్కల చూడగా పురుగుల మందు డబ్బా కనిపించింది. అలాగే తాగు నీటి ట్యాంక్‌లోనూ పురుగుల మందు కలిపినట్లు-గా సిబ్బంది గుర్తించారు. దీంతో అప్రమత్తమైన పాఠశాల సిబ్బంది.. విద్యార్థులను తాగునీటి కుళాయిల వైపు వెళ్లకుండా చూశారు. మధ్యాహ్న భోజనం వండలేదు. ఈ ఘటనపై ఉపాధ్యాయులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.సరైన సమయానికి పాఠశాల సిబ్బంది గుర్తించి మధ్యాహ్న భోజనం వండకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. ధర్మపురి పాఠశాలలో దాదాపు 30 మంది విద్యార్థులు చదువుతున్నారు. వీరంతా విష ప్రయోగం నుంచి బయటపడటంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు. కాగా, ఈ ఘటనపై పాఠశాల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్థులు మండిపడుతున్నారు. అసలు స్కూల్ పిల్లలపై విష ప్రయోగం చేయాల్సిన అవసరం ఎవరికి ఉందని.. చిన్న పిల్లలు ఏం పాపం చేశారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇచ్చోడలోని ప్రభుత్వ పాఠశాల వంట గదిలోని నీటిలో పురుగుల మందు కలిపిన ఘటనలో నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు. కుటుంబ కలహాల కారణంగానే నిందితుడు ఇలాంటి దుశ్చర్యకు పాల్పడినట్లు ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. ఈ మేరకు కేసుకు సంబంధించిన వివరాలను ఎస్పీ మీడియాకు వెల్లడించారు. ఈ నెల 13, 14వ తేదీల్లో సెలవు కావడంతో ఇచ్చోడ మండలం ధర్మపురి గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాలను మూసివేశారు.

# నత్తనడకన ధాన్యం కొనుగోళ్లు

### మద్దతు ధరలను పట్టించుకోని అధికారులు

### దళారులకు తక్కువ ధరలకే అమ్ముకోవాల్సిన దుస్థితి

ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలు నత్తనడకన సాగుతున్నాయి. జిల్లా వ్యాప్తంగా 20 రోజుల నుంచి వరి కోతలు సాగుతున్నాయి. ఇప్పటివరకు 12 వేల ఎకరాల్లో కోతలు పూర్తయ్యాయి.43 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వచ్చింది. కాని ఇందులో వంద మెట్రిక్ టన్నుల ధాన్యం కూడా నేటికీ కొనుగోలు చేయలేదు. ధాన్యం సేకరణకు జిల్లాలో 225 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు- చేసినా రైతులకు ఉపయోగపడడం లేదు. ఈ నెల మూడు నుంచి కొనుగోళ్లను ప్రారంభించామని అధికారులు ప్రకటించినప్పటికీ కేంద్రాల్లో పూర్తిస్థాయి సౌకర్యాలు కల్పించకపోవడంతో కొనుగోళ్లు ముందుకు సాగడం లేదు. ప్రభుత్వం సవాలక్ష నిబంధనలు విధించడం, కొనుగోలు కేంద్రాలకు సిబ్బంది రాకపోవడంతో అన్నదాతలకు దిక్కుతోచడం లేదు. వాతావరణ మార్పులు, ధాన్యం నిల్వ చేసుకునే వెసులుబాటు- లేకపోవడంతో తప్పని పరిస్థితుల్లో దళారులను ఆశ్రయించాల్సి వస్తోంది. ఇప్పటి వరకూ కేవలం 98 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మాత్రమే ప్రభుత్వం కొనుగోలు చేసింది. ఈ ఏడాది రబీ సీజన్‌లో కాకినాడ జిల్లాలో 1.62 లక్షల ఎకరాల్లో 1.45 లక్షల మంది రైతులు వరిని పండించారు. 5.70 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా. ఆన్‌లైన్ రిజిస్ట్రేష్రన్, తేమ శాతం తదితర నిబంధనల వల్ల రైతులు దళారులను ఆశ్రయించాల్సి వస్తోంది. మరోపక్క సిబ్బంది కూడా కొనుగోలు కేంద్రాలకు పూర్తిస్థాయిలో రావడం లేదు. గత ఖరీఫ్‌లో ధాన్యం కొనుగోలుకు సంబంధించిన వేతనాలు కూడా ఇవ్వకపోవడంతో చాలామంది విధులకు గైర్హాజరవుతున్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో కొన్నిచోట్ల సిబ్బంది హాజరవుతున్నప్పటికీ కొనుగోళ్లు మాత్రం నత్తనడకనే సాగుతున్నాయి. ఇప్పటి వరకు రెండు కేంద్రాల నుంచి 98 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేయడం కేంద్రాల పనితీరుకు నిదర్శనం.ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు సరిగా పనిచేయకపోవడంతో గత్యంతరం లేని పరిస్థితుల్లో రైతులు తక్కువ ధరకు ధాన్యాన్ని అమ్ముకోవాల్సి వస్తోంది. ప్రభుత్వం సాధారణ రకం క్వింటాలు రూ.2,300, ఎ-గ్రేడ్ రకానికి రూ.2,320 మద్దతు ధరగా ప్రకటించింది. ప్రభుత్వ మద్దతు ధర ప్రకారం 75 కిలోలకు సాధారణ రకానికి రూ.1725, ఎ-గ్రేడ్ రకానికి రూ.1740 రావాల్సి ఉంది. కానీ దళారులు రూ.1,400 మించి కొనుగోలు చేయడం లేదు. కోతలు కోసిన తర్వాత తేమ శాతం ఎక్కువగా చూపించి రూ.1000కే అడుగుతున్నారని పిఠాపురం నియోజకవర్గ పరిధిలోని పలువురు రైతులు చెబుతున్నారు. బస్తాపై రూ.340 నష్టపోవాల్సి వస్తుందని తెలిపారు. ఇప్పటి-కై-నా ప్రభుత్వం స్పందించి పూర్తిస్థాయిలో కొనుగోలు కేంద్రాలను అందుబాటు-లోకి తీసుకొచ్చి నిబంధనలను సడలించి మద్దతు ధరకే ధాన్యాన్ని కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని రైతాంగం కోరుతోంది. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని ఇంకా సేకరించడం లేదని రైతులు వాపోతున్నారు.



సాధారణ రకం మద్దతు ధర ప్రకారం (75 కిలోలు) రూ.1,740 అని చెబుతున్నారు. ప్రయివేటు వ్యాపారులకు రూ.1,400కు అమ్ముకోవాల్సి వచ్చింది. ఒక్కో బస్తాపై రూ.340 నష్టపోవాల్సి వచ్చింది. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల ద్వారా నిబంధనలు సడలించి మద్దతు ధర అందించి రైతులను ఆదుకోవాలి.ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో సిబ్బంది ఎవరూ అందుబాటులో ఉండడం లేదు. తప్పనిసరి పరిస్థితుల్లో ప్రయివేటు- వ్యాపారులను ఆశ్రయించాల్సి వస్తోంది. తేమ శాతం పేరుతో వారు తక్కువ ధర చెల్లిస్తున్నారు. వాతావరణ మార్పులు, ధాన్యం దాచుకునే వీలు లేకపోవడంతో తక్కవ రేటుకే అమ్ముకోవాల్సి వస్తోంది.

# భూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టం అవగాహన కార్యక్రమాలను విజయవంతం చేయాలి

### జిల్లా ఇంచార్జి కలెక్టర్ డాక్టర్ శ్రీజ

### ఏప్రిల్ 17 నుంచి ఏప్రిల్ 30 వరకు భూ భారతి పై అవగాహన కార్యక్రమాలు నిర్వహణ

### భూ భారతి అవగాహన కార్యక్రమాల నిర్వహణ షెడ్యూల్ విడుదల చేసిన జిల్లా ఇంచార్జి కలెక్టర్

**ఖమ్మం ( క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ):** ప్రజలకు ఉన్న భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన ఆర్ఓఆర్ చట్టం భూ భారతిపై అవగాహన కల్పించేందుకు నిర్వహిస్తున్న కార్యక్రమాలను విజయవంతం చేయాలని జిల్లా ఇంచార్జి కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏప్రిల్ 17 నుంచి ఏప్రిల్ 30 వరకు ఖమ్మం జిల్లాలోని మండల కేంద్రాల్లో భూ భారతి చట్టంపై ప్రజలకు, రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమాల నిర్వహణ షెడ్యూల్ పై విస్తృతంగా ప్రచారం కల్పించాలని మండల కేంద్రాల్లోని ముఖ్యమైన ప్రదేశాలు గ్రామ పంచాయతీ ఆఫీసులు తహసిల్దార్ కార్యాలయం పోలీస్ స్టేషన్ వద్ద పోస్టర్స్ ప్రదర్శించాలని, కరపత్రాలను తయారుచేసి గ్రామాలలో పంచాలని జిల్లా ఇంచార్జి కలెక్టర్ తెలిపారు. ఏప్రిల్ 17 నుండి 30 వరకు ఉదయం 9.00 గంటల నుండి మ. 12.00 గంటల వరకు, మధ్యాహ్నం 2.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు నియోజకవర్గ మండల కేంద్రాల వారీగా నిర్వహించు అవగాహన కార్యక్రమాల వివరాలు పాలేరు అసెంబ్లీ నియోజకవర్గంలో ఏప్రిల్ 17 న ఉదయం 9.00 గంటలకు నేలకొండపల్లి మండలంలో, ఏప్రిల్ 19న ఉదయం 9.00 గంటలకు తిరుమలాయపాలెం మండలంలో, మధ్యాహ్నం 2.00 గంటలకు కూసుమంచి మండలంలో, ఏప్రిల్ 21 న ఉదయం 9.00 గంటలకు



ఖమ్మం రూరల్ మండలంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహణ. ఖమ్మం అసెంబ్లీ నియోజక వర్గంలో ఏప్రిల్ 21 న మధ్యాహ్నం 2.00 గంటలకు ఖమ్మం అర్బన్ మండలంలో, ఏప్రిల్ 22న ఉదయం 9.00 గంటలకు రఘునాథపాలెం మండలంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహణ. మధిర అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ఏప్రిల్ 22 న మధ్యాహ్నం 2.00 గంటలకు ముదిగొండ మండలంలో, ఏప్రిల్ 23 న ఉదయం 9.00 గంటలకు మధిర మండలంలో, మధ్యాహ్నం 2.00 గంటలకు ఎర్రుపాలెం మండలంలో, ఏప్రిల్ 24న ఉదయం 9.00 గంటలకు చింతకాని మండలంలో, మధ్యాహ్నం 2.00 గంటలకు బోనకల్ మండలంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహణ. లివైరా అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ఏప్రిల్ 25 న ఉదయం 9.00 గంటలకు వైరా మండలంలో, మధ్యాహ్నం 2.00 గంటలకు ఏన్కూరు మండలంలో, ఏప్రిల్ 26 న ఉదయం 9.00 గంటలకు కొణిజర్ల మండలంలో, మధ్యాహ్నం 2.00 గంటలకు సింగరేణి మండలంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహణ. సత్తుపల్లి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ఏప్రిల్ 28 న ఉదయం 9.00 గంటలకు సత్తుపల్లి మండలంలో, మధ్యాహ్నం 2.00 గంటలకు వేంసూర్ మండలంలో, ఏప్రిల్ 29 న ఉదయం 9.00 గంటలకు కల్లూరు మండలంలో, మధ్యాహ్నం 2.00 గంటలకు పెనుబల్లి మండలంలో, ఏప్రిల్ 30న ఉదయం 9.00 గంటలకు తల్లాడ మండలంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహణ. ఇల్లందు అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ఏప్రిల్ 30 న మధ్యాహ్నం 2.00 గంటలకు కామేపల్లి మండలంలో భూ భారతి చట్టంపై అవగాహన కార్యక్రమాలు జరుగుతాయని, జిల్లాలోని రైతులు, భూ యజమానులు, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ప్రజలు తమ మండలాల పరిధిలో జరిగే అవగాహన కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని జిల్లా ఇంచార్జి కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



## దాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

మోటకొండూర్ క్రైమ్ మిర్రర్:యాదాద్రి భువనగిరి జిల్లా: మోటకొండూరు మండలంలోని ఇక్కుర్తి, దిలావర్పూర్ ,కాటేపల్లి ,కొండాపూర్, కదిరి గూడెం గ్రామాలలోని ఐ కె పి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ చైతన్య రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం కనీస మద్దతు ధర కల్పిస్తూ రైతులు దాన్యము అమ్మిన వెంటనే రైతుల ఖాతాలో పడే విధంగా చర్యలు తీసుకొంటుంది. ఎవ్వరు కూడా దళారులకు తక్కువ ధరకు అమ్మి నష్టపోవద్దని, అందరు కూడా ఐకేపీ సెంటర్స్ లోనే ధాన్యమును అమ్మాలని అన్నారు, ఈ కార్యక్రమంలో ఆలేరు ఏ ఎం సి వైస్ చైర్మన్ మదార్ గౌడ్, మోటకొండూరు ఎంపీడీఓ ఇందిర, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గంగాపురం మల్లేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కరుని రఘునాథ రాజ్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు యేల్లేంల సంజీవరెడ్డి, కాంగ్రెస్ మహిళా మండల అధ్యక్షురాలు బోయిన ఝాన్సీ,ఏపీఎం సత్యనారాయణ ,ఆర్ ఐ రామారావు , మండల సమాఖ్య అధ్యక్షురాలు కవిత ,సీసీలు మల్లేష్ ,సంతోష గారు,ఏఈవో లు,ఆయా గ్రామ సంఘాల అధ్యక్షులు,వివోఏలు ఐకెపి కొనుగోలు కేంద్రాల కమిటీ మెంబర్స్ రైతులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన ప్రైవేటు టీచర్ కి ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

**ఖమ్మం ( క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ):** ఖమ్మం 3 టౌన్ ఏరియా పంపింగ్ వెల్ రోడ్ లో నివాసముండే కలకోట నరేష్ తెలంగాణ నారాయణ స్కూల్ లో గణిత ఉపాధ్యాయులుగా పని చేయుచున్నారు ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదంలో గాయపడి రెండు కాళ్లకు ఆపరేషన్ చేయించడం జరిగింది ఈ విషయాన్ని గమనించిన తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ నాయకులు రామాల కాంతారావు, సాగర్ ,వెంకట్, వెంకటేష్ ,అశోక్, శ్యాంసన్, సుధాకర్ ,మల్లికార్జున్ .తదితరులు నరేష్ నీ పరామర్శించి ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ తరపున 16000 రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ సందర్భంగా అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ జిల్లాలో ఏ ప్రైవేట్ ఉపాధ్యాయునికి ఎటువంటి కష్టం వచ్చినా తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు అలాగే గాయపడిన ఉపాధ్యాయుడు త్వరగా కోలుకొని యధావిధిగా తన పని తాను చేసుకుంటూ ముందుకెళ్లాలని ఆత్మస్థైర్యాన్ని నింపారు ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ తాము సంఘానికి ఎంతో రుణపడి ఉన్నట్లు కృతజ్ఞతలు



తెలియపరిచారు.



## ప్రజలను ఇబ్బంది పెడితే ఊరుకునే ప్రసక్తే లేదు

### కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**కూకట్ పల్లి, ఏప్రిల్ 16 (క్రైమ్ మిర్రర్) :** ప్రజలను ఇబ్బంది పెడితే ఊరుకునే ప్రసక్తే లేదని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. బుధవారం కూకట్ పల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయానికి నియోజకవర్గానికి చెందిన మహిళలు వచ్చి తమ గోడు వెళ్ళబోసుకున్నారు. ముఖ్యంగా నియోజకవర్గంలో మంచినీరు అందక చాలా ఇబ్బంది పడుతున్నామని గత పదేళ్ల కాలంలో మంచినీటికి ఎప్పుడు ఇబ్బంది పడిన దాఖలాలు లేవని గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు బిందెలతో ఏ విధంగా ఎదురు చూడాల్సిన పరిస్థితి ఉందో ఇప్పుడు అలాగే ఉందని అంతేకాకుండా ప్రభుత్వం మంచినీరు సరఫరా చేయక, తమ బోరులు వేసుకుంటే అవి కూడా తీసుకెళ్లిపోయి అక్రమంగా కేసులు పెట్టి వేధిస్తున్నారని తాము ఎలా బతకాలని విలపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ ప్రజలకు కనీసం మంచినీళ్లు కూడా అందనీయకుండా వారిపై ఈ విధంగా అక్రమంగా కేసులు పెట్టి వేధించడం ఎంతవరకు సబబు అని వారికి మంచినీరు ఇవ్వక వారు వేసుకున్న బోర్లను తీసుకెళ్లిపోయి మీరేమో నీళ్ల ట్యాంకులను బయటకు అమ్ముకుంటారని అధికారులు పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదే పరంపర కొనసాగితే మంచినీటి సరఫరా కార్యాలయం ముందు పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేయాల్సిన పరిస్థితి వస్తుందని తక్షణమే ఇటువంటి చర్యలు ఉపసంహరించుకోవాలని ప్రజలకు ఏమాత్రం ఇబ్బంది కలిగినా ఊరుకునే ప్రసక్తే లేదని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హెచ్చరించారు.

## టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఈడీ కార్యాలయం ముందు నిరసన, ధర్నా కార్యక్రమం

### కార్యకర్తలకు పిలుపునిచ్చిన బండి రమేష్



**కూకట్ పల్లి, ఏప్రిల్ 16 (క్రైమ్ మిర్రర్) :** కేంద్రంలోని బీజేపి నరేంద్ర మోడీ రాజకీయ కక్ష సాధింపు ధోరణిని నిరసిస్తూ నేడు 17న హైదరాబాద్ ఈడి కార్యాలయం ముందు టీపీసీసీ అధ్యక్షతన అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం చేపడుతున్నట్లు కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేషనల్ హెరాల్డ్ విషయంలో కక్షపూరితంగా ఏఐసిసి అగ్ర నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ పేర్లను చార్జిషీట్లో చేర్చడాన్ని నిరసిస్తూ టీపీసీసీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. కావున కూకట్ పల్లి నియోజకవర్గంలోని బ్లాక్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, బ్లాక్ మహిళా అధ్యక్షురాలు , డివిజన్ మహిళా అధ్యక్షురాలు, అనుబంధ సంస్థల అధ్యక్షులు యువజన విభాగం ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, మహిళా నాయకురాళ్ళు, కార్యకర్తలు, ఉదయం 9:30 కు మూసాపేట చౌరస్తాకు పెద్ద ఎత్తున తరలి రావలసిందిగా విజ్ఞప్తి చేశారు. అనంతరం అక్కడనుండి ఈడీ కార్యాలయానికి ర్యాలీగా తరలి వెళ్లనున్నట్లు తెలిపారు. కావున పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

## ప్రభుత్వం అందించే మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు

### ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి

### మండల తాసిల్దార్ దేవా సింగ్

**క్రైమ్ మిర్రర్,నాంపల్లి :** నాంపల్లి మండల పరిధిలోని పెద్దాపురం గ్రామంలో మండల సమైక్య ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మండల తాసిల్దార్ దేవా సింగ్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్య వర్తులను నమ్మకుండా ప్రభుత్వం అందించే మద్దతు ధర ధాన్యం కొనుగోలు కేంద్రంలోనే లభిస్తున్నందున, రైతులు నేరుగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నేను అమ్ముకోవాలని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామకృష్ణ శర్మ, ఏవో శివ కుమార్, ఎ పి ఎం వినోద్, మండల సమైక్య అధ్యక్షురాలు కమిటీ నెంబర్స్ ఇందిర, వెంకటమ్మ, భవాని, ఏ ఈ ఓ జగన్, సీ సి లు మాసన, సత్యనారాయణ, శ్రీశైలం, నాగమ్మ రైతులు దశరథ, వెంకటయ్య, సైదయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణలో బండి రమేష్ పై వస్తున్న విమర్శలు న్యాయ సమ్మతమే కాదు

### ఎస్సీ ఎస్టీ సంఘం అధ్యక్షుడు, దళిత రత్న బాబ్జి కుమార్

**కూకట్ పల్లి, ఏప్రిల్ 16 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం హౌసింగ్ బోర్డు కాలనీ ఫోర్త్ ఫేస్ ప్రాంతం ఆషియా ఖండంలో అతిపెద్ద కాలనీగా పేరుగాంచిన ప్రాంతంలో ఎస్సీ ఎస్టీ సంఘం అధ్యక్షుడు, దళిత రత్న బాబ్జి కుమార్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించడం జరిగింది. దళిత రత్న అవార్డు గ్రహీతగా అంబేద్కర్ ఆశయాలపై నిబద్ధత కలిగిన వ్యక్తిగా కొన్ని విషయాలు స్పష్టంగా తెలపాలని విజ్ఞప్తి చేశాను. కూకట్ పల్లి నియోజకవర్గంలో బండి రమేష్ ఎంతోకాలంగా అంబేద్కర్ ఆశయాలను ప్రజల్లో విస్తరించేందుకు శ్రమిస్తున్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోనూ ఆయన విగ్రహాల ఏర్పాటు కోసం కృషి చేసిన త్యాగాన్ని గుర్తించాలన్నారు. ఇటీవల బండి రమేష్ అంబేద్కర్ ను అవమానించారని కొన్ని వర్గాలు ఆరోపించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ప్రతి విషయంలోను అంబేద్కర్ అభిమానులను చీల్చేలా కుట్రపూరితంగా వ్యవహరించడం మనం గుర్తించాల్సిన విషయం. బండి రమేష్ పాత్రను విమర్శించడం అన్యాయమని ఈ సందర్భంగా స్పష్టం చేస్తున్నాను. కూకట్ పల్లి నియోజకవర్గంలో బండి రమేష్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం కృషి చేస్తున్న



వ్యక్తి. అటువంటి వ్యక్తి అంబేద్కర్ ని అవమానించారు అంటే నేను ఒప్పుకోను. ఎందుకంటే మన హక్కులు, స్వేచ్ఛ, స్వతంత్రం, రాజ్యాంగ పరిరక్షణ కోసం మండుటెండలో బండి రమేష్ చేస్తున్న కృషి అభినందనీయం. అంబేద్కర్ విధానాలను, ఆశయాలను ముందుకు తీసుకెళ్తున్న వ్యక్తి బండి రమేష్ నేను కూకట్ పల్లి అంబేద్కర్ అభిమానులను, దళిత నాయకులను వివరణ కోరగా, వారు అన్నది ఏమిటంటే బండి రమేష్ ఊరేగింపుగా వెళ్లారని ప్రచారం చేస్తున్నారు. అది వాస్తవం కాదు. మన దళిత సంఘ నాయకులు వారిని కూర్చోమన్నారు. పైగా వారు తెలియజేసింది ఏమిటంటే వెనక పక్క ఫోటో ఉన్న విషయాన్ని బండి రమేష్ గుర్తించలేదు. ఫోటో ఉన్న విషయాన్ని తెలియజేయగా పక్కకు జరిగి ఆ చిత్రపటానికి వారు గౌరవించి పక్కకు జరగటం జరిగింది. ఇంతగా మన అంబేద్కర్ ని అభిమానించే బండి రమేష్ పై నిందించటం తగదు. ప్రతిసారి కించపరచడం మనకు తగదన్నారు.

# మణికంఠ కలర్ ల్యాబ్ హత్య కేసును చేదించిన నల్లగొండ పోలీసులు

## నలుగురు నిందితుల అరెస్ట్ -జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపిఎస్



**నల్లగొండ నిఘా ప్రతినిధి(క్రైమ్ మిర్రర్):** నల్లగొండ రామగిరిలోని మణికంఠ కలర్ ల్యాబ్ లో దారుణ హత్యకు గురైన సురేష్ మర్డర్ కేసులో నలుగురు నిందితులను అరెస్టు చేసి, రెండు ద్విచక్ర వాహనాలు, ఒకటి మారుతి జెన్ కారు మరియు ఆరు సెల్ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ తెలిపారు.. బుధవారం జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు... రిటైర్డ్ ఎక్సైజ్ సిఐ మాతరి వెంకటయ్య తన కుమార్తె సంసారం నాశనం కావడానికి కారణం తన అల్లుడి యొక్క అన్న అయిన గద్దపాటి సురేష్ అనే వ్యక్తి కారణము అని అభిప్రాయం ఏర్పరుచుకున్న మృతుని యొక్క తమ్ముని మామ మరియు తమ్ముని భార్య గద్దపాటి ఉమా మహేశ్వరి మృతుడిని హత్య చేయించేందుకు గతములో నేవీ లో పని చేసి రిటైర్డ్ అయిన స్కాట్ డిటెక్టివ్ ఏజెన్సీకి చెందిన చిక్కు కిరణ్ కుమార్ అలియాస్ సికె. కుమార్ అనే వ్యక్తికి, అతని తమ్ముడు ముష%శీ% జగదీష్ లకు సుపారి ఇచ్చిహత్య చేయించినారు అని తెలిపారు... ఈ కేసులో ఏ1 అయిన మాతరి వెంకటయ్య, ఏ2 అయిన చిక్కు కిరణ్ కుమార్, ఏ3 అయిన ముషం జగదీష్, ఏ4 అయిన గద్దపాటి ఉమామహేశ్వరిలపై నల్లగొండ పోలీసులు కేసు నమోదు చేశారు.

**హత్యచేయుటకు గల కారణాలు**

2017 లో ఏ1- మాతరి వెంకటయ్య తన కుమార్తె అగు ఏ4- గద్దపాటి ఉమా మహేశ్వరి ని నకిరేకల్ పట్టణానికి చెందిన గద్దపాటి నరేష్ అనే యువకుడితో 2017 లో వివాహం చేశాడు. కొన్నాళ్ల వరకు సంసారం సజావుగా సాగినప్పటికీ, నరేష్ మరొక స్త్రీతో అక్రమ సంబంధం పెట్టుకొని తన భార్యను దూరంగా ఉంచడంతో ఆమెను శారీరకంగా, మానసికంగా హింసకు గురి చేయడము వల్ల భార్యాభర్తల మధ్య వివాదాలు మొదలయ్యి కేసులు కోర్ట్ లలో నడుస్తుంది.. ఈ విషయానికి కారణం అయిన గద్దపాటి నరేష్ యొక్క అన్న అగు గద్దపాటి సురేష్ కారణమని, అతను మరొక స్త్రీతో చాలా కాలము నుండి సన్నిహిత్యంగా ఉంటూ, తన భార్యకు ధూరంగా వుండేవాడని, అతనీతో పాటు అతని తమ్ముడు నరేశ్ కూడా అక్రమ సంబంధము కొనసాగించుటకు ప్రోత్సహిస్తున్నాడని, అతడిని ఏ విధంగానైనా తుద ముట్టించినట్లయితే, తన అల్లునికి బుద్ది వచ్చి తన కూతురుతో మంచిగా ఉంటాడన్న దురాలోచనతో, పథకము ప్రకారము హైదరాబాదులోని కొత్తపేటకు చెందిన స్కాట్ డిటెక్టివ్ ఏజెన్సీకి చెందిన ఏ2 చిక్కు కిరణ్ కుమార్ అలియాస్ సికె కుమార్ ను సంప్రదించి, అతని ద్వార నిఘా పెట్టించారు. దర్యాప్తులో నరేష్ మరో మహిళతో సహజీవనం చేస్తూ ఒక పాపను కన్నాడని సమాచారం రాగా, ఈ తతంగానికి సురేషే ప్రోత్సాహకుడేనని నమ్మిన ఏ1- వెంకటయ్య, అతని కూతురు ఏ4- ఉమా మహేశ్వరి ఇద్దరు బలంగా నిర్ణయించుకుని, అతన్ని హత్య చేయించాలని నిర్ణయించారు. ఇట్టి విషయములో ఇరువురూ ఏ2- కిరణ్ కుమార్ కు చెప్పగా అందుకు తాను నేను గతములో నేవీలో కమ్యునికేషన్ వింగ్ లో పని చేసినానని, ఆధారాలు దొరక్కుండా హత్య ఏ విధంగా చేయాలో తనకు బాగా తెలుసునని, తనకు 15లక్షల రూపాయలు ఇస్తే హత్య చేస్తానని ఒప్పంధము కుదుర్చుకున్నాడు. అందులో భాగంగా 2 లక్షల రూపాయలను అడ్వాన్స్ గా ముట్టజెప్పారు. తన పథకములో బాగంగా ఏ2- చిక్కు కిరణ్ కుమార్ ఒక నెల క్రితం తన బంధువు అయిన ఏ3- ముషం జగదీష్ను చేరదీసి అతనికి 3 లక్షలు పారితోషికంగా ఇస్తానని ఆశ చూపించి హత్యలో భాగస్వామిగా చేసుకున్నాడు. నెల రోజుల నుండి నల్లగొండలో తిరుగుతూ, గద్దపాటి సురేశ్ కదలికలపై హత్య గురించి రెక్కీనిర్వహించాడు.

**హత్య ఎలా జరిగింది**

ఈనెల 11న శుక్రవారం సాయంత్రం ఏ2- కిరణ్ కుమార్ హైదరాబాద్లో హత్యకు కావలసిన వస్తువులైన, చాకులు, మాస్కులు, టోపీలు, గ్లౌస్ లు సిద్దం చేసుకుని, కారులో బయలుదేరి నల్గొండకు వచ్చు మార్గ మధ్యలో, చెరువుగట్టు సమీపములో అప్పటికే అక్కడ వేచి చూస్తున్న ఏ3- జగదీష్తో కలిసిన తర్వాత, వారు ఇద్దరూ రాత్రి 10:20 గంటలకు నల్లగొండ రామగిరి సెంటర్ లో, గల మణికంఠ లేజర్ కలర్ ల్యాబ్ వద్దకు చేరుకొని, ముందుగా వేసుకున్న పథకంలో బాగంగా మృతుడు గద్దపాటి సురేశ్ షాపు వెనుక అప్పటికే పెట్టి ఉంచిన, ద్విచక్ర వాహనమును తీసుకుని మృతుని షాపు వద్దకు వచ్చి తమకు ఫోటోలు ప్రింట్ కావాలని అడుగగా అతడు రాత్రి అయ్యింది, రేపు ఉదయం రమ్మని అనగా అర్జెంట్ గా కావాలని మాటల్లో పెట్టి, మృతుడు పనిలో నిమగ్నమై ఉండగా, అదే అదునుగా బావించి అతనిపై కత్తులతో దాడి చేసి, గొంతు కోసి, వీపు బాగములో, కడుపులో విచక్షణా రహితంగా పొడిచి ధారుణంగా హత్య చేసారు. హత్య అనంతరం వారు బైక్ పై చెరువుగట్టుకు వెళ్ళి రక్తం అంటిన బట్టలు, కత్తులు కారులో పెట్టుకొని మూసి వాగు సమీపములోని చెట్ల పొదలలో విసిరి వేసి హైదరాబాదు పారిపోయారు. పై నేరస్తులు ఏ1-ఏ4 లను బుధవారం రోజు అరెస్ట్ చేసి కోర్ట్ లో హాజరు పరిచామని వెల్లడించారు.. ఇట్టి కేసును నల్లగొండ డిఎస్పి కె.శివరాంరెడ్డి ఆద్వర్యంలో నల్లగొండ 2 టౌన్ సీఐ ఎస్.రాఘవరావు, శాలిగౌరారం సీఐ కె. కొండల్ రెడ్డి, నల్లగొండ 1 టౌన్ సీఐ ఏ.రాజశేకర్ రెడ్డి, ఎస్ఐ లు వై.సైదులు, డి. సైదాబాబు, పి.విష్ణుమూర్తి, బి. సాయి ప్రశాంత్, సిబ్బంది కలిసి నాలుగు బృందాలుగా ఏర్పడి, త్వరితగతిన ఛేదించారు. వీరిని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అభినందించారు.

## ఇసుక వ్యాపారులపై ఆర్డీవో సీరియస్

### అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని ఎమ్మార్వో కి ఆదేశం


క్రైమ్ మిర్రర్
అక్రమ ఇసుక వ్యాపారం చేస్తాం..! ఎవరు ఆపుతారో చూస్తాం..!
పోలీసులు, రెవెన్యూ అధికారులంటే లెక్కేలేదు
ఇసుకాసురుల ఆగడాలు అన్ని ఇన్ని కాదు
16 Apr 2025 / Page 7
epaper.crimemirror.com

**క్రైమ్ మిర్రర్ వార్తకు స్పందన**

**హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఏప్రిల్ 16:** వెంకటాపూర్ (ఆర్) గ్రామంలో జరుగుతున్న అక్రమ ఇసుక రవాణాపై బుధవారం "క్రైమ్ మిర్రర్" దినపత్రికలో వచ్చిన "అక్రమ ఇసుక వ్యాపారం చేస్తాం ఎవరు ఆపుతారో చూస్తాం" అనే శీర్షిక తొ వచ్చిన కథనానికి అధికారులు స్పందించారు. సహజ వనరులను దోచుకుని సొమ్ము చేసుకునే ఇసుకాసురులకు అడ్డుకట్ట వేసే దిశగా చర్యలు చేపట్టారు. ఇట్టి విషయం లొ బుధవారం ఆర్డీవోతొ కలిసిన విలేకరులతో అక్రమ ఇసుక రవాణ పై ఆర్డీఓ మైపాల్ రెడ్డిని వివరణ కోరగా,తక్షణమే స్పందించి కౌడిపల్లి తాసిల్దార్ 'కి ఫోన్ ద్వారా గ్రామంలో జరిగే అక్రమ ఇసుక రవాణా జరగకుండా అధికారులు నిఘాపెంచాలని, గ్రామ ప్రత్యేక కార్యదర్శిని గ్రామంలో జరిగే అక్రమాలపై దృష్టి సారించి, అక్రమాలకు పాల్పడిన వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## ఈ నెల 24 న మహిళా ప్రాంగణంలో మామిడి తోట వేలం

### ఖమ్మం మహిళా ప్రాంగణ అధికారిణి విజేత వేల్పుల



ఖమ్మం( క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ) : ఖమ్మం నగరం మహిళా ప్రాంగణం టేకులపల్లి క్యాంపస్ నందు గల మామిడి తోటలో మామిడికాయలు వేలం ఈనెల 24న ఉదయం జరగనున్నట్లు ఖమ్మం మహిళా ప్రాంగణ అధికారిణి విజేత వేల్పుల తెలిపారు. మామిడి తోట వేలంలో పాల్గొనే ఆసక్తి గలవారు పేర్లు నమోదు చేసుకొని ఈ నెల 24న హాజరుకావాలని కోరారు.ఇతర వివరములకు ఫోన్ నెం. 7660022512 నందుగాని లేదా నేరుగా మహిళా ప్రాంగణం టేకులపల్లి లోని ఆఫీసునందు గాని సంప్రదించగలరు.

## ఆర్థిక ఇబ్బందులు తాళలేక వ్యక్తి ఆత్మహత్య




చౌటుప్పల్, క్రైమ్ మిర్రర్: ఆర్థిక ఇబ్బందులు తాళలేక వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో మంగళవారం చోటుచేసుకుంది. చౌటుప్పల్ పట్టణ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... పందేటి చలపతి రావు (38), బుడ్డవరం గ్రామం, గన్నవరం మండలం, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి 20 ఏళ్ల క్రితం చౌటుప్పల్ పట్టణానికి వలస వచ్చాడు. చౌటుప్పల్ పట్టణంలోని గణేష్ నగర్ లో తన భార్య పిల్లలతో కలిసి నివాసముంటున్న చలపతి రావు కుటుంబాన్ని ఆర్థిక ఇబ్బందులు చుట్టుముట్టాయి. ఈ క్రమంలోనే గణేష్ మస్తాపానికి గురై ఈనెల 15న రాత్రి సుమారు 8 గంటల సమయంలో ఆర్థిక ఇబ్బందులు తాళలేక మంగళవారం ఇంట్లో ఉరేసుకొని బలవన్మరణానికి పాల్పడ్డాడు. చలపతి రావు స్థానిక దివిస్ కంపెనీలో లేబర్ గా విధులు నిర్వహిస్తున్నాడు. మృతుడి తండ్రి పందేటి వీర రాజు తన కుమారుని మృతికి గల కారణాలు తెలియదని, కేసు నమోదు చేసి తన కుమారుడు చలపతి రావు మృతి పై విచారణ జరిపి న్యాయం చేయాలని కోరారు. మృతుడి తండ్రి పందేటి వీర రాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ మన్మథ కుమార్ తెలిపారు.

## బి.పి.మండల్ అవార్డు గ్రహీత బేగంపేట నర్సింహులుకు శుభాకాంక్షలు తెలిపిన గోపి రజక

### టిఆర్ఆర్ఎస్ కు ఏడవ అవార్డు కావడం గమనార్హం

### అవార్డుకు ఎంపిక చేసిన బడుగుల నాగార్జునకు ధన్యవాదాలు



హైదరాబాద్, ఏప్రిల్ 16(క్రైమ్ మిర్రర్): తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర యూత్ ప్రధాన కార్యదర్శి బేగంపేట నర్సింహులు ఎనిమిది సంవత్సరాలుగా రజక కులస్తుల తరపున అనేక సేవా కార్యక్రమాలు, ఎస్సీ ఉద్యమాల్లో పాల్గొనడం వృత్తిదారుల పక్షాన నిలబడి పోరుబాట పట్టిన ఉద్యమనేతగా గుర్తింపు తెచ్చుకున్న నర్సింహా రజక బేగంపేట కి యాదవ రాజ్యాధికార సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బడుగుల నాగార్జున హైదరాబాద్ బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో బి.పి.మండల్ అవార్డుతో సత్కరించారు. నర్సింహా రజక బేగంపేట్ కి తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక, రాష్ట్ర కమిటీ తరపున అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం.

## కనుల పండుగగా సంకటహర చతుర్థి



నిజాంపేట్, క్రైమ్ మిర్రర్: నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 2వ డివిజన్ పరిధిలోని శ్రీ మహాగణపతి ఆలయంలో బుధవారం సంకటహర చతుర్థి పర్వదిన వేడుకలు కనుల పండుగగా జరిగాయి. శ్రీ మహాగణపతి ఆలయ అర్చకులు సూరారం సందీప్ శర్మ ఆధ్వర్యంలో స్వామివారికి పంచామృత అభిషేకం, భగవన్నామ స్మరణ, హారతి, మంత్రపుష్పము, ప్రత్యేక అలంకరణ, విశేషాలు పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ మహాగణపతి ఉత్సవ సమితి సభ్యులు బోట్ల తిరుపతి, దార్కోల్ శ్రీనివాసరావు, సందీప్, రాంపుల్లారెడ్డి, జానకిరామ్, మహిళా కమిటీ సభ్యులు బొట్ల సుజాత తోట రాజేశ్వరి జయంతి, జ్యోతి శరణ్య, సరిత, రజని, రశ్విత, దార్కోల్ జ్యోతి, లావణ్య, డివిజన్ లోని మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## చిలప్ చెడ్ మండల ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షునిగా అరుణ్ గౌడ్ ఎన్నిక



హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఏప్రిల్ 16: చిలప్ చెడ్ మండల ఎలక్ట్రానిక్ మీడియా నూతన అధ్యక్షునిగా గౌండ్ల అరుణ్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అరుణ్ గౌడ్ నర్సాపూర్ నియోజకవర్గ పరిధిలోని పలు ప్రజా సమస్యల పై వార్తలు రాసి ప్రజల మన్ననలు పొందడంలో ముందు వరుసలో ఉన్నాడని చెప్పవచ్చు. ఈయన గత 8 సంవత్సరాలు గా పలు పత్రికల్లో, టివి ల్లో పనిచేశారు. ప్రస్తుతం నర్సాపూర్ నియోజకవర్గ పరిధిలోని ప్రముఖ న్యూస్ ఛానెల్లో చాల ఆక్టివ్ గా పనిచేస్తున్నారు. ప్రజా సమస్యలపై పై స్పందించడంలో ఆయనకు ఆయనే సాటి అని చెప్పవచ్చు.

## నూకపంగు గోపాలకృష్ణ కు నంది అవార్డు





కోదాడ ఏప్రిల్ 16 ( క్రైమ్ మిర్రర్): కోదాడ : ఉజ్వల సంస్థ అధ్యక్షురాలు లక్ష్మి బుధవారం ప్రకటించారు.జయ ఇంటర్నేషనల్ హొటల్ ఆబిట్స్ హైదరాబాద్ లో అవార్డుల ప్రధానోత్సవం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రముఖ సాంఖ్యక శాస్త్రాన్ని పెగ్నలు దైవజ్ఞ శర్మ చేతుల మీదుగా నంది అవార్డు అందుకున్నారు. పేద కుటుంబంలో పుట్టిన గోపాలకృష్ణ కళ ను నమ్ముకుని స్వశక్తితో వందలాది భక్తి, సామాజిక, గీతాలు పాడుతూ గాయకుడిగా ఎదిగారు. గోపాలకృష్ణ మాట్లాడుతూ ఈ అవార్డు రావడం వెనుక యెన్నో ఏండ్ల శ్రమ ఉందన్నారు.నంది అవార్డుకు నేను ఎంపిక కావడం ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా పలువురు మిత్రులు బంధువులు హర్షణ వ్యక్తం చేస్తూ గోపాలకృష్ణ ను అభినందించారు. ముమ్ముందు ఇంకా ఉన్నత స్థాయికి ఎదగాలని, కోదాడకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# పేరు గొప్ప ఊరు దిబ్బ అన్నచందంగా అధికారుల తీరు

## కలుషిత నీటి సరఫరాలో ఇబ్బందులు పడుతున్న ప్రజలు

## బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రావులకోళ్ల నాగరాజు

గండిపేట్(క్రైం మిర్రర్): పేరు గొప్ప ఊరు దిబ్బ అన్నచందంగా కోట్లాది రూపాయల ప్రజాధనంతో హిమాయత్‌సాగర్ దగ్గర ప్లాంట్ ఏర్పాటు చేసిన అవే మురికి నీరు ప్రజలకు సరఫరా చేస్తున్నారని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రావులకోళ్ల నాగరాజు ఆరోపించారు. బండ్లగూడ జాగీరులో కలుషిత నీరు సరఫరా అవుతుండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. గత వారం జలమండలి మేనేజర్‌కు సమస్యను వివరిస్తే ఆయన సందర్శించి మళ్లి సమస్య రాకుండా చూస్తామని హామీ ఇచ్చారన్నారు. కానీ దరిద్రం ఏమిటంటే గతంలో నీళ్లు ఇప్పటి నీళ్లు చూస్తే మరింత విషమంగా సరఫరా అవుతున్నాయన్నారు. హిమాయత్‌సాగర్ నుంచి వస్తున్న ఆ మురుగు నీరు వాడుకోలేక జలమండలి నుంచి ట్యాంకర్లు బుక్ చేసుకుంటే ఇది పరిస్థితి ఉందన్నారు. దయచేసి ఎన్నిసార్లు అధికారులకు ఈ సమస్య వివరించిన నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారన్నారు. అధికారులు కూడా ఒక రెండు రోజు రోజులు ఈ నీటిని వాడండి అప్పుడు ప్రజల బాధ అర్థం అవుతుందన్నారు. ప్రజలకు శుద్ధమైన మంచినీటిని సరఫరా చేయకపోతే పెద్ద ఎత్తున ధర్నా చేస్తామని హెచ్చరించారు. బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్‌లో శుద్ధమైన నీరు అందిస్తున్నామని చెప్పుకునే కాంగ్రెస్ నాయకులు దీనికి ఎం సమాధానం చెప్పాలి.



# బీఆర్ఎస్ గుడ్ మార్నింగ్ మణికొండ



గండిపేట్(క్రైం మిర్రర్): మణికొండ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం గుడ్ మార్నింగ్ మణికొఒండ కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో భాగంగా నాయకులు లాలమ్మ గార్డెన్స్ పరిసర ప్రాంతాల్లో సందర్శించారు. స్థానిక మాజీ ప్రజాప్రతినిధులేమో సమస్యలు లేవని చెపుతుండగా స్థానికులు మాత్ర కొకొల్లలుగా సమస్యల వెల్లువ వివరాలు వెల్లిబుచ్చారు. ఆస్తిపన్ను కట్టడానికి ఎవరూ వ్యతిరకం కాదని కానీ పెంచిన విధానాన్ని ప్రతి ఒక్కరు దుయ్యబడుతున్నారన్నారు. ఈ మధ్య కాలంలో ప్రజలకు నేరుగా కానీ వార్త పత్రికల ద్వారా కానీ తెలియ పరుచకుండా కనీసం కౌన్సిలర్ల ద్వారా కౌన్సిల్సా చర్చ చేయకుండా ఇంటి పన్ను పెంచడం దారుణమని ఇట్టి విధానాన్ని ప్రతి ఒక్కరూ ప్రశ్నిస్తున్నారన్నారు. పైగా సరైన సమాచారం ఇవ్వకపోగా ఏ ఆధారం పరిగణలోకి తీసుకోని కొంత మందికి ఆస్తిపన్ను పెంచి మరికొంత మందికి అసలు పెంచకపోవడం విడ్డూరమని వివరణ అడిగితే మున్సిపాలిటీ అధికారుల నుంచి అసలు స్పందనే లేదని ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించిస్థానికుల సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ, గుట్టమీది నరేందర్, అందే లక్ష్మణ్‌రావు, బుద్దోలు బాబు, సంఘం శ్రీకాంత్, శ్రీనివాస్‌చారి, యాలాల కిరణ్, భానుచందర్, సుమనళిని, బొడ్డు శ్రీధర్, రాజు తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ వరంగల్ సభ విజయవంతం కావాలని బిఆర్ఎస్వి ఆధ్వర్యంలో పాదయాత్ర

### వరంగల్ సభ విజయమే మన లక్ష్యం – బిఆర్ఎస్వి

### బిఆర్ఎస్వి పాదయాత్రకు సంఘీభావం తెలిపిన చౌటుప్పల్ మండల పార్టీ అధ్యక్షుడు గిర్కటి నిరంజన్ గౌడ్

**చౌటుప్పల్, క్రైమ్ మిర్రర్:** బిఆర్ఎస్వి విద్యార్థి విభాగం, యువజన శక్తి ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్రలో చౌటుప్పల్ మండల పార్టీ అధ్యక్షుడు గిర్కటి నిరంజన్ గౌడ్ పాల్గొని సంఘీభావం తెలిపారు. అనంతరం మాట్లాడుతూ... ఈ నెల 27న వరంగల్ లో జరగబోయే బిఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ బహిరంగ సభ విజయవంతం కావాలని కోరుతూ, బిఆర్ఎస్ విద్యార్థి విభాగం చేపట్టిన పాదయాత్ర ప్రజల్లో విశేష స్పందన పొందుతుందని అన్నారు. "ఈ పాదయాత్ర ఓ యువశక్తి సందేశం అన్నారు. రాష్ట్రం కోసం, నాయకత్వం కోసం, ప్రజల భవిష్యత్ కోసం యువత చూపుతున్న అంకితభావం అభినందనీయమని అన్నారు. కెసిఆర్ నాయకత్వం లో దేశానికే ఆదర్శంగా నిలిచిన తెలంగాణ ప్రయాణాన్ని ముందుకు తీసుకెళ్లే బాధ్యత మనందరిదని అన్నారు. వరంగల్ లో జరగబోయే బిఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ బహిరంగ సభ లో ప్రజలు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు.

## బండ్లగూడ జాగీరు కార్పొరేషన్‌లో కమీషనర్ పర్యటన



గండిపేట్(క్రైం మిర్రర్): బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు డివిజన్‌లలో బుధవారం కమీషనర్ బి.శరత్‌చంద్ర పర్యటించారు. కార్పొరేషన్ పరిధిలోని 11వ డివిజన్‌లోని దర్గాఖలీజ్‌ఖాన్‌లో, 12వ డివిజన్‌లోని హిమాయత్‌సాగర్‌లో బుధవారం స్వీపింగ్ పనులను, 3వ డివిజన్‌లోని మాధవినగర్ కాలనీలో అండర్ డ్రై నేజీ క్లీనింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన కార్మికులకు పలు సూచనలు, సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో శానిటరీ జవాన్లు మీర్జా టౌఫిక్, మల్లేష్, రాము తదితరులు పాల్గొన్నారు.



## శివరాంపల్లిలోని గౌతమ్ మోడల్ స్కూల్‌ను సీజ్ చేసిన అధికారులు

**గండిపేట్(క్రైం మిర్రర్):** రాజేంద్రనగర్ మండల కేంద్రంలో సరైన పర్మిషన్ లేకుండా లక్షల రూపాయల డోనేషన్‌లు తీసుకుంటున్న శివరాంపల్లి గౌతమ్ మోడల్ స్కూల్‌ను బుధవారం అధికారులు సీజ్ చేశారు. తెలంగాణ సామాజిక స్టూడెంట్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధికార ప్రతినిధి రమేష్‌గౌడ్ ఫిర్యాదుతో అధికారులు స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సరైన పర్మిషన్, సరైన భవన నిర్మాణం కాకుండా ఒక రూమ్‌ను ముస్తాబు చేసి పిఅల్లల నుంచి లక్షల రూపాయలు డోనేషన్ తీసుకుంటున్న శివరాంపల్లి గౌతమ్ మోడల్ సూఇ్కల్‌పై చర్యలు తీసుకోవాల్సిందిగా ఎంఈవోకు ఫిర్యాదు చేశామన్నారు. వెంటనే స్పందించి అధికారులు, సిబ్బంది స్కూల్ సీజ్ చేయడం జరిగిందన్నారు. అదే విధంగా రాజేంద్రనగర్ మండల కేంద్రంలో అనేక స్కూల్స్ ముందర టెక్నో టాలెంట్ అనేటటువంటి పర్మిషన్ లేనటువంటి తోకలను తగిలించుకోని మధ్యతరగతి ప్రజలను మభ్యపెడుతూ లక్షల రూపాయలు ప్రజలను దోచుకుంంటున్నారన్నారు. ప్రైవేటు పాఠశాలలో బుక్కులు, పెన్నులు, దుస్తుల దండజోరుగా జరుగుతుందన్నారు. దీనిపైన వెంటనే డీఈవో స్పందించి టాక్స్ స్పోర్ట్స్ వేసి ప్రైవేట్ స్కూల్స్‌ను తనిఖీ చేసి వాటిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆంజనేయులు, సురేష్, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## ఘనంగా మాజీ పార్లమెంట్ సభ్యులు తులసీరామ్ వర్ధంతి

గండిపేట్(క్రైం మిర్రర్): రాజేంద్రనగర్ సర్కిల్ జై భీమ్ జై రామ్ జయంతోత్సవ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం మాజీ పార్లమెంట్ సభ్యులు వి.తులసీరామ్ 5వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేంద్రనగర్ అంబేద్కర్ చౌరస్తాలో అన్ని దళిత సంఘాల నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను గుర్తుచేసుకోని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఎడ్లకాడి సూర్యం, వర్రీలలిత్, పోయిల జీవన్‌దాస్, పచ్చ శ్రీనివాస్, దాసరి రమేష్, మంగళారం శ్రీనివాస్, పత్యార నర్సింహ్మా, వేము వందనం, మాజీ అధ్యక్షులు గొల్కొండ రాజుకుమార్, పంబాల రాజు, పోయిల మోహన్‌రావు, ఇట్యాల వెంకటేష్, బలరామ్, సంజీవ, ఎడ్లకాడి చంద్రశేఖర్, బర్ల సుమన్, కవ్యగూడెం జనార్థన్, ప్రసాద్, సంతోష్, చాంద్, నరేష్, బబ్లు, కోడూరి రాజు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేసిన ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్



గండిపేట్(క్రైం మిర్రర్): ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకు సీఎంఆర్ఎఫ్ ఎంతగానో ఉపయోగపడుతుందని రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ అన్నారు. మణికొండ శివాజీనగర్ కాలనీకి చెందిన కె.నాగజ్యోతి గత కొంత కాలంగా అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం చేరగా ఆమెకు ఆర్థికంగా ఇబ్బందులు ఉండడంతో ముఖ్యమంత్రి సహాయ నిధికి ధరఖాస్తు చేసుకోగా సీఎంఆర్ఎఫ్ చెక్కు 60 వేలు మంజూరు చేయించి ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ చేతుల మీదుగా అందజేశారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు వైద్య ఖర్చుల నిమిత్తం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ కె.రామకృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ యాలాల నరేష్, బుద్దోళ్లు శ్రీరాములు, మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ ఏర్పుల కుమార్, వినయ్‌రెడ్డి, శివగంగ, సంతోష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
విలేకరులు కావలెను
క్రైమ్ మిర్రర్ తెలుగు దినపత్రికలో
పనిచేయుటకు సిటీ బ్యూరో, జిల్లా బ్యూరోలు,
నియోజకవర్గం, మండలాలవారీగా
అనుభవం కలిగిన రిపోర్టర్లు కావలెను.
ఆసక్తిగలవారు ఈ క్రింది
నెంబరుకు సంప్రదించగలరు.
9393446188

# బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో కమీషనర్ శరత్‌చంద్ర సమీక్షా సమావేశం






గండిపేట్(క్రైం మిర్రర్): బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో కౌన్సిల్ హాల్‌లో కమీషనర్ శరత్‌చంద్ర అధ్యక్షతన సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. త్రాగునీటి వనరులు, వార్డు వారీగా కార్యచరణ ప్రణాళిక, ఇందిరమ్మ ఇండ్లు రీవెరిఫికేషన్, రాజీవ్ యువ వికాసం ధరఖాస్తుల పరిశీలన, ఎల్ఆర్ఎస్ సర్వే, అడ్వర్ టైస్మెంట్ పన్నుల వసూలు, పర్మనెంట్ మైగ్రేషన్ పెన్షన్స్ వెరిఫికేషన్, మహిళ సంఘాల ద్వారా స్కూల్ యూనిఫామ్ తయారీ, నూతన సంఘాల ఏర్పాటు, వివిధ వార్డులలో పారిశుధ్య పనులు నిర్వహణ, ట్రేడ్ లైసెన్స్‌ల జారీ, స్వచ్ఛ సర్వేక్షన్%-%2025 సిటిజన్ ఫీడ్ బ్యాక్, ప్రాపర్టీ టాక్స్ కలెక్షన్స్, ఆన్%-%అస్సెస్డ్, అండర్ అస్సెస్డ్ పన్ను విధింపు, ఇంజనీరింగ్ విభాగంలో వివిధ వార్డులలో అభివద్ధి పనుల పురోగతి, నూతన పనులు చేపట్టడం, వన మహోత్సవం గల టార్గెట్స్ ప్రకారం మొక్కలు పెంచుట, నాటిన మొక్కల సంరక్షణ, నర్సరీ నిర్వహణ, ఆర్థిక సంవత్సరం 2025%-%26లో టార్గెట్స్, వివిధ వార్డులలో వీధిదీపాల నిర్వహణ, నూతన లైట్లు ఏర్పాటు రిపైర్స్, భవన నిర్మాణ అనుమతులు, ఆక్యుపెన్సీ సర్టిఫికెట్లు విడుదల, అక్రమ నిర్మాణలపై చర్యలు, కోర్టు కేసులపై సమీక్షించారు. ఈ సమావేశంలో మేనేజర్ ఈ.మంజులత, డిప్యూటీ ఈఈ జి.యాదయ్య, వివిధ సెక్షన్ల అధికారులు, సెక్షన్ అసిస్టెంట్లు, వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, వర్క్ ఇన్‌స్పెక్టర్లు, డీఈవోలు, ఆర్‌పీలు, శానిటరీ జవాన్లు తదితరులు పాల్గొన్నారు.






## ప్రజలకు నీటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక కార్యచరణ రూపొందించాలి

గండిపేట్(క్రైం మిర్రర్): బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కిస్మత్‌పూర్ కార్యాలయంలో అడిషనల్ కలెక్టర్ ప్రతిమసింగ్ బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. బండ్లగూడ జాగీరు, శంషాబాద్, మణికొండ, నార్సింగి, తుక్కుగూడ, జల్‌పల్లి, ఆదిబట్ల, బడంగ్‌పేటగ్, మీర్‌పేట్, పెద్ద అంబర్‌పేట్, తుర్కయంజాల్ మున్సిపాలిటీల కమీషనర్లతో, జలమండలి అధికారులతో త్రాగునీటి సమస్యలపై సమన్వయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ వేసవి కాలంలో త్రాగునీటి సమస్యలను అధిగమించడానికి వార్డు వారీగా కార్యాచరణ చేసుకోవాలన్నారు. అవసరమైన ప్రాంతాలలో అత్యవసర పరిస్థితుల్లో ట్యాంకర్ల ద్వారా నీళ్లు సరఫరా చేయాలని ఆదేశాలు జారీ చేశారు. నిధుల విషయంలో కానీ ఇతర సమస్యలు ఉన్నా వెంటనే తెలియపరచాలన్నారు. మున్సిపల్ కమీషనర్లు, జలమండలి అధికారులు సమన్వయంతో పని చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ శరత్ చంద్ర,సమావేశంలో వివిధ మున్సిపాలిటీ, మున్సిపల్ కార్పొరేషన్ల కమీషనర్లు, మున్సిపల్ అధికారులు, జలమండలి అధికారులు పాల్గొన్నారు.........

## పోషన్ పక్వాడ్లో భాగంగా గ్రోత్ మానిటరింగ్ పై సిడిపిఓ మేడం గారి అవగాహన...!



జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్): %వా%పోషన్ పక్వాడ్ థౌసంద్ డేస్ లో భాగంగా సిడిపిఓ వీరలక్ష్మి ఆధ్వర్యంలో తిరుమలాపూర్ గ్రామంలో ప్రెగ్నెంట్ లాక్టింగ్ మదర్స్ పిల్లలు కిషోర్ బాలికలు వీరికి మిల్లెట్స్ గురించి రాగులు సజ్జలు కొర్రలు వీటిలో ఉన్న పోషక విలువల గురించి తెలియజేసినారు అలాగే ఆకుకూరలు మునగాకు పాలకూర కరివేపాకు వీటి గురించి తెలియజేసినారు అలాగే గర్భిణీ స్త్రీలు బాలింతలు కిశోర బాలికలు తీసుకునే ఆహార నియమాల గురించి అవగాహన కల్పించినారు మరియు మూడు సంవత్సరాలు నిండిన పిల్లలని అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని తెలియజేసినారు గ్రోత్ మానిటర్ గురించి పిల్లల బరువులు చూసినారు పిల్లలు ఎత్తుకు తగిన బరువు వయసుకు తగిన ఎత్తు ఉండాలని వివరించినారు ఇందులో పాల్గొన్న వారు సిడిపిఓ వీరలక్ష్మి మల్యాల మరియు సూపర్వైజర్ జానకి సబ్ సెంటర్ డాక్టర్ మౌనిక ఏఎన్ఎం లక్ష్మి ఆశ వసంత ఉమా మంగ అంగన్వాడీ టీచర్స్ లాల్బి లలిత హరిత ఆయ రాజమ్మ తల్లులు అందరూ పాల్గొన్నారు.

## రైతుల ఉచ్చుకు చిక్కుకున్న చిరుత

మదనపల్లె, (క్రైమ్ మిర్రర్): అన్నమయ్య జిల్లా మదనపల్లె మండలం పొన్నేటిపాళ్యం గ్రామం సమీపంలోని అడవిలో ఓ చిరుత ఉచ్చులో చిక్కుకుంది. రైతులు తమ పంట పొలాలను అడవి జంతువుల నుంచి కాపాడుకోవడానికి ఏర్పాటు చేసిన ఉచ్చులో ఈ చిరుత చిక్కుకొని గంటల తరబడి నరకయాతన అనుభవించింది. బుధవారం ఉదయం పొలాలకు వచ్చిన రైతులు చిరుతను కనుక్కొని ఫారెస్ట్ అధికారులకు సమాచారం ఇచ్చారు. దీంతో సమీప గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున గుమికూడారు. రాత్రి నుంచి ఉచ్చులో చిక్కుకున్న చిరుతను బయటకు తీసేందుకు ఫారెస్ట్ ప్రయత్నాలు చేసారు. ఎఫ్ ఆర్ వో జయ ప్రసాద్ రావు, సబ్ డి ఎఫ్ ఓ శ్రీనివాసులు, ఫారెస్ట్ ఆఫీసర్లు సుమిత, జయరాం, ఉమాదేవిలు సంఘటన స్థలానికి చేరుకున్నారు. తరవాత దానిని సురక్షితంగా అడవిలోకి వదిలారు.

# సినీనటుడు రాజ్‌తరుణ్ ఇంటి ముందు హైడ్రామా






గండిపేట్(క్రైం మిర్రర్): గండిపేట మండలం కోకాపేటలోని సినీనటుడు రాజ్‌తరుణ్ ఇంటి వద్ద బుధవారం హైడ్రామా కొనసాగింది. నగరంలోని మూసాపేట ప్రాంతం నుంచి రాజ్‌తరుణ్ ఇంటికి వారి తల్లిదండ్రులు రాజేశ్వరి, బసవరాజులు కొంతమంది కేర్ టేకర్స్‌తో కలిసి వచ్చారు. అప్పటికే ఆ ఇంట్లో ఉంటున్న లావణ్యతో వారికి ఘర్షన మొదలైంది. ఇప్పటి వరకు కిరాయి ఇంటిలో ఉంటున్న తాము సొంత ఇంటికి రావాలన్న ఉద్దేశంతోనే వచ్చామని వారు వెల్లడించారు. లావణ్య వేరే గదిలో ఉంటే తాము ఇతర గదిలో ఉంటామని చెప్పుకోచ్చారు. కానీ లావణ్య మాత్రం కావాలనే ఇక్కడకు వచ్చి గొడవలు చేయాలని చూస్తున్నారని ఆరోపించింది. తమకు సంబంధించి కేసు కోర్టులో ఉందని పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి వచ్చాకే ఇక్కడకు రావాలని వారిని నివారించింది. ఇంట్లోకి వస్తూనే సీసీ కెమెరాలను ధ్వంసం చేశారని ఆరోపించింది. రౌడీలను తీసుకువచ్చి దౌర్జన్యం చేస్తున్నారని ఆరోపించింది. రాజ్‌తరుణ్ తల్లిదండ్రులు ఇంట్లోకి వెళ్లేందుకు ప్రయత్నించగా లావణ్య వారిని అడ్డుకుంది.

## సోనియా,రాహుల్‌లపై ఇడి కేసు

### నేడు ఇడికార్యాలయం ముందు ధర్నా: పిసిసి

హైదరాబాద్,ఏప్రిల్16(ఆర్ఎన్ఎ):సోనియా, రాహుల్‌లపై ఇడి కేసులకు నిరసనగాటీ-పీసీసీ ఆధ్వర్యంలో గురువారం ఈడీ కార్యాలయం వద్ద ధర్నా చేయనున్నట్లు చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ వెల్లడించారు. నేషనల్ హెరాల్డ్ కేసులో ఈడీ వైఖరిని నిరసిస్తూ.. రేపు ఉదయం 10 గంటలకు ఈడీ కార్యాలయం వద్ద కాంగ్రెస్ ధర్నాకు దిగనున్నట్లు- తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ..ఈడీ ఛార్జిషీట్లలో సోనియా, రాహుల్ పేర్లను కక్ష పూరితంగా చేర్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయ కక్ష సాధింపులను నిరసిస్తూ ధర్నా ఉంటు-ందని మహేశ్‌కుమార్ గౌడ్ చెప్పారు. కాగా, నేషనల్ హెరాల్డ్ కేసుకు సంబంధించిన మనిలాండరింగ్ కేసులో కాంగ్రెస్ అగ్ర నేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీలపై ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ మంగళవారం చార్జిషీటు- దాఖలు చేసింది. కాంగ్రెస్ ఓవర్ సీస్ యూనిట్ చీఫ్ శామ్ పిట్రోడా, సుమన్ దూబేతో సహా మరికొందరు ముఖ్యనేతల పేర్లను కూడా చార్జిషీటు-లో పేర్కొంది. సోనియా, రాహుల్, ఇతర నాయకులు, యంగ్ ఇండియన్ అనే ప్రైవేటు- కంపెనీతో సహా పలువురు ప్రముఖ రాజకీయ నాయకులు మనీలాండరింగ్ కు పాల్పడ్డారని, నేరపూరిత కుట్ర పన్నారని ఫిర్యాదులో ఈడీ ఆరోపించింది. ఏప్రిల్ 25న ఈ కేసు తదుపరి విచారణను చేపట్టనున్నట్లు- ఢిల్లీలోని రౌస్ ఎవెన్యూ కోర్టు తెలిపింది.

## నేటినుంచి భూభారతి అవగాహన సదస్సులు

### నాలుగు మండలాల్లో పైలెట్ ప్రాజెక్టుగా అమలు

### ఉమ్మడి పాలమూరు జిల్లాలో ప్రారంభించనున్న పొంగులేటి

హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్): ధరణి స్థానంలో తీసుకుని వచ్చిన తెలంగాణ భూ భారతి కార్యక్రమం గురువారం నుంచి నాలుగు మండలాల్లో పైలట్ ప్రాజెక్టుగా అమలు కానుంది. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెడుతున్న భూభారతి పైలట్ ప్రాజెక్టు రాష్ట్రంలోని నాలుగు మండలాల్లో ప్రారంభించనున్నారు. ములుగు జిల్లా వెంకటాపురం, ఖమ్మం జిల్లా నేలకొండపల్లి, కామారెడ్డిలోని లింగంపేట, నారాయణపేట జిల్లా మద్దూర్ మండలంలోని ఖాజీపురంలో భూ భారతి పైలట్ ప్రాజెక్టు ప్రారంభించనున్నారు.. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని మద్దూర్ మండలం ఖాజీపురంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రాజెక్టు ప్రారంభించనున్నారు. అలాగే.. వికారాబాద్ జిల్లా పుడూరు గ్రామంలో జరిగే భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొననున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జరుగనున్న భూ భారతి చట్టం అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్లు, ఎమ్మెల్యేలు, రెవెన్యూ అధికారులు పాల్గొననున్నారు. ఏప్రిల్ 17 నుంచి జూన్ 2 వరకు భూ భారతి చట్టం పై అవగాహన సదస్సులు నిర్వహించనుంది ప్రభుత్వం. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఒక ప్రతిష్టాత్మకమైన కార్యక్రమం ఇది. దీని ప్రయోజనం రాష్ట్రంలో భూ నిర్వహణను సమర్థవంతంగా నిర్వహించడం , రైతులకు, పర్యావరణానికి అనుకూలంగా భూముల వినియోగాన్ని ప్రోత్సహించడం. ఈ కార్యక్రమం, తెలంగాణలో భూముల రిజిస్ట్రేషన్, భూమి చట్టాలు, ఆస్తి హక్కుల పునరుద్ధరణ వంటి ముఖ్యమైన అంశాలను కవర్ చేస్తుంది. భూ భారతి కార్యక్రమం ద్వారా, ప్రభుత్వమే భూముల ఖాతాలు, రికార్డులను సరికొత్తగా సృష్టించి వాటి మాలికల హక్కులను సులభంగా ప్రజలకు అందించేందుకు సహాయపడుతుంది. అంతేకాకుండా, ఇది రైతులకు భూములపై అనువైన పర్యవేక్షణను, కరెంట్ పొదుపు, పర్యావరణ పరిరక్షణ అంశాలు వంటి వాటిపై అవగాహన కూడా పెంచుతుంది.



## సొరంగంలో కొనసాగుతున్న సహాయకచర్యలు

### 55 రోజులు దాటినా జాడలేని మృతుల ఆనవాళ్లు

### రాష్ట్ర ప్రభుత్వం సాంకేతిక కమిటీ ఏర్పాటు

హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్): ఎస్ఎల్‌బీసీ సొరంగంలో చిక్కుకున్న వారి కోసం 55 రోజులుగా సహాయక చర్యలు కొనసాగుతూనే ఉన్నాయి. చివరి 50 మీటర్ల ప్రాంతం వరకు 800 టన్నుల ఇనుము, 1200 క్యూబిక్ మెట్రిక్ టన్నులకు పైగా వ్యర్థాలను తొలగించారు. మిగిలిన ప్రాంతం చాలా ప్రమాదకరంగా ఉందని, మిగిలిన వ్యర్థాలను తొలగిస్తే ప్రతికూల పరిణామాలు ఎదుర్కోవాల్సి రావొచ్చని జీఎస్ఐ హెచ్చరించింది. సహాయక చర్యలు కొనసాగిస్తే సహాయక చర్యల్లో పాల్గొనే వారికి ప్రమాదం ఎదురుకావచ్చని ఆందోళన వ్యక్తం చేసింది. వీటన్నింటి నేపథ్యంలో అవసరమైన అనుమతులు తీసుకొని సహాయక చర్యలు చేపట్టాలని కమిటీకి ప్రభుత్వం సూచించింది.ఈ క్రమంలో ఎస్ఎల్‌బీసీ సొరంగంలో సహాయక చర్యల పూర్తి కోసం రాష్ట్ర ప్రభుత్వం సాంకేతిక కమిటీని ఏర్పాటు చేసింది. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్వహించిన సమీక్షలో తీసుకున్న నిర్ణయం మేరకు కమిటీ ఏర్పాటు చేశారు. ఈ మేరకు కమిటీ ఏర్పాటు చేస్తూ రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ ఉత్తర్వులు జారీ చేసింది. ఎన్డీఆర్ఎఫ్ పదో బెటాలియన్ కమాండెంట్, ఎన్జీఆర్ఐ డైరెక్టర్, జీఎస్ఐ డిప్యూటీ- డైరెక్టర్ జనరల్, ఎన్సీఎస్ డైరెక్టర్, బీఆర్‌వో కల్నల్ పరీక్షిత్ మెహ్రా, తెలంగాణ పీసీసీఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ అదనపు డీజీ, సీడీవో సీఈ, నాగర్‌కర్నూల్ కలెక్టర్, ఎస్పీ, ఎస్ఎల్‌బీసీ చీఫ్ ఇంజినీర్, నిపుణులు సాంకేతిక కమిటీలో సభ్యులుగా ఉండనున్నారు. ఎస్ఎల్‌బీసీ సొరంగంలోని చివరి 30 నుంచి 50 మీటర్ల క్రిటికల్ జోన్‌లో ఉన్న రాతి పొరల స్థితి కారణంగా ఆ ప్రాంతంలో ఎలాంటి సహాయక చర్యలు చేపట్టవద్దని జీఎస్ఐ సూచించింది. ఈ నేపథ్యంలో ఆ క్రిటికల్ జోన్‌లో అనుసరించాల్సిన కార్యాచరణ, వ్యూహాల రూపకల్పనకు ప్రభుత్వం ఈ కమిటీని ఏర్పాటు చేసింది. నిర్దిష్ట గడువులోగా ఆరుగురు కార్మికుల మృతదేహాలను వెలికితీసి కుటు-బసభ్యులకు అప్పగించేలా కమిటీ చర్యలు

## మూడేళ్లలో రాజధాని నిర్మాణం పూర్తి

### రైతులకు అపోహలు వద్దన్న మంత్రి నారాయణ

**అమరావతి,(క్రైమ్ మిర్రర్):** రాజధాని అమరావతి పై కొంతమంది లేనిపోని అపోహలు సృష్టిస్తున్నారని పురపాలకశాఖ మంత్రి పి.నారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు. భూములు ఇచ్చిన రైతులకు ఎలాంటి అనుమానాలు వద్దన్నారు. రైతుల భూముల ధర నిలవాలన్నా.. పెరగాలన్నా స్మార్ట్ ఇండస్ట్రీస్ రావాలని చెప్పారు. బుధవారం మీడియాతో మంత్రి మాట్లాడారు. రైతులకు ఇచ్చిన హామీ మేరకు వారి భూములను పూలింగ్ కింద అభివృద్ధి చేసి వాటా చెల్లిస్తామని అన్నారు. విదేశాల నుంచి వచ్చి పరిశ్రమలు పెట్టాలంటే ఫ్లైట్ కనెక్టివిటీ- ఉండాలి. అందుకే అంతర్జాతీయ స్థాయి విమానాశ్రయం కట్టాలనేది సీఎం చంద్రబాబు ఆలోచన. స్మార్ట్ ఇండస్ట్రీస్ వస్తేనే యువతకు ఉద్యోగాలు వస్తాయి. ఎయిర్‌పోర్ట్ కోసం భూసేకరణ లేదా భూ సమీకరణ అనే దానిపై ఇంకా నిర్ణయం తీసుకోలేదు. ఇప్పటికే అమరావతిలో పనులు ప్రారంభం అయ్యాయి. భూములిచ్చిన రైతు సోదరులకు ఎలాంటి అపోహలు వద్దు. ఇచ్చిన మాట ప్రకారం అన్నీ చేస్తాం. మూడేళ్లలో రాజధాని నిర్మాణం పూర్తవుతుందని పి.నారాయణ తెలిపారు.



# పోర్న్‌సైట్లకు అశ్లీల వీడియోల సరఫరా

## అమ్మాయిలను ట్రాప్ చేసి వీడియోల చిత్రీకరణ

## గుంతకల్లు కేంద్రంగా ముగ్గురు వ్యాపారం

## గుట్టురట్టు చేసిన ఎస్‌వోటి పోలీసులు

**గుంటూరు,(క్రైమ్ మిర్రర్):** అశ్లీల వెబ్‌సైట్లకు వీడియోలు సరఫరా చేస్తున్న ముఠాను అరెస్ట్ చేసినట్లు- 'ఈగల్' చీఫ్ ఆకే రవికృష్ణ తెలిపారు. ముగ్గురు నిందితులను గుంటూరులో పోలీసులు మీడియా ముందు ప్రవేశపెట్టారు. అశ్లీల వెబ్‌సైట్లకు నిందితులు వీడియోలను అందిస్తున్నారు. క్రిప్టో కరెన్సీ ద్వారా చెల్లింపులు చేస్తున్నారు. గుంతకల్లుకు చెందిన లూయిస్ కాల్ సెంటర్ నడుపుతూ అక్కడ పనిచేస్తున్న వారితో బలవంతంగా అశ్లీల వీడియోలు చిత్రీకరిస్తున్నాడు. వాటిని నిషేధిత వెబ్‌సైట్లకు విక్రయిస్తున్నాడు. సైప్రస్ దేశానికి చెందిన సైట్ నిర్వాహకులు ఆన్‌లైన్ చెల్లింపులు చేస్తున్నారు. లూయిస్‌తో పాటు- శ్రీకాకుళానికి చెందిన గణేశ్, జ్యోత్స్నలను అరెస్ట్ చేశాంఅని రవికృష్ణ తెలిపారు. అమ్మాయిలను ట్రాప్ చేసి ముగ్గులోకి దింపేవారు... అమ్మాయిల న్యూడ్ వీడియోలను బ్యాన్ చేసిన పోర్న్ వెబ్ సైట్లకు అమ్ముకుంటూ లక్షలకు లక్షలు సంపాదించేవారు... ఇలాంటి ఓ దుర్మార్గపు గ్యాంగ్ ఆట కట్టించారు సైబర్ సెక్యూరిటీ పోలీసులు.పల్లె గణేష్, తులగపు జ్యోత్నది శ్రీకాకుళం జిల్లా పాతపట్నం. ఉద్యోగం కోసం బెగళూరు వెళ్లారు. వీరికి అనంతపురం జిల్లా గుంతకల్లుకు చెందిన లూయిస్ తో పరిచయం ఏర్పడింది. లూయిస్ గుంతకల్లులో కాల్ సెంటర్ నిర్వహిస్తున్నాడు. ముగ్గురూ కలిసి ఈజీగా డబ్బు సంపాదించడంపై దృష్టిపెట్టారు. పోర్న్ వెబ్ సైట్లకు అమ్మాయిల వీడియోలు అమ్మితే భారీగా డబ్బులు



వస్తాయని భావించారు. అంతే అప్పటినుంచి అమాయక అమ్మాయిలను ట్రాప్ చేయడం మొదలుపెట్టారు. కాల్ సెంటర్ కు వచ్చే అమ్మాయిలను మాయమాటలు చెప్పి ట్రాప్ చేసేవాడు. గణేష్, జ్యోత్నలు కూడా బెంగళూరులో అమ్మాయిలను ట్రాప్ చేసేవారు. వీళ్లు ఒక స్టూడియో సెటప్ కూడా ఏర్పాటు చేసుకున్నారు. తమ ట్రాప్ లో పడిన అమ్మాయిలతో న్యూడ్ వీడియోలు తీసేవారు. సైప్రస్ కు చెందిన ఎక్స్ యాంపస్టర్ అనే పోర్న్ వెబ్ సైట్ తో లింక్ పెట్టుకున్నారు. ఈ పోర్న్ సైట్ ఇండియాలో బ్యాన్ చేశారు.

అయితే వీరు మాత్రం యూఆర్ఎల్ లింక్ ద్వారా పోర్న్ వెబ్ సైట్ లోకి అమ్మాయిల న్యూడ్ వీడియోలను పంపించేవారు. ఈ వెబ్ సైట్ లో లైవ్ వీడియోలను కూడా పెట్టేవారు. ఇలా అమ్మాయిల న్యూడ్ వీడియోలు, లైవ్ లో న్యూడ్ వీడియోలు పెట్టడం ద్వారా భారీగా సంపాదించేవారు. అయితే సైబర్ సెక్యూరిటీ- పోలీసులకు వచ్చిన సమాచారంతో అలర్ట్ అయ్యారు. ఈ వ్యవహారంపై దర్యాప్తు ప్రారంభించారు. పోలీసుల దర్యాప్తులో భయంకరమైన నిజాలు బయటపడ్డాయి. డబ్బులకోసం అమ్మాయిలను ట్రాప్ చేస్తున్నారని, వారి న్యూడ్ వీడియోలను లైవ్ లో పెట్టేందుకు ఏకంగా స్టూడియో ఏర్పాటు చేశారని దర్యాప్తులో తేలింది. ఇప్పటికే ఎక్స్ యాంపస్టర్ పోర్న్ వెబ్ సైట్ లో అనేక వీడియోలు, అమ్మాయిలతో లైవ్ లు కూడా ఇచ్చినట్లు- పోలీసులు చెబుతున్నారు. అమ్మాయిల అశ్లీల వీడియోలు పెట్టడం ద్వారా నిందితులు గణేష్, జ్యోత్న, లూయిస్ లు లక్షల్లో సంపాదించారని పోలీసుల విచారణలో తేలింది. గణేష్, జ్యోత్నలు 16 లక్షలు, లూయిస్ 11 లక్షలు పోర్న్ వీడియోలు సంపాదించినట్లు సైబర్ సెక్యూరిటీ- పోలీసులు గుర్తించారు. ఈ డర్టీ గ్యాంగ్ ఎంతమంది అమ్మాయిలను ట్రాప్ చేసి న్యూడ్ వీడియోలను పోర్న్ వెబ్ సైట్లలో అప్ లోడ్ చేశారో గుర్తించే పనిలో పడ్డారు. సైబర్ మోసాలకు గురైనవారు వెంటనే 1930ను సంప్రదించాలని సూచిస్తున్నారు..

## వైసిపి సోషల్ మీడియా యాక్టివిస్ట్ అరెస్ట్

**గుంటూరు,(క్రైమ్ మిర్రర్):** వైసీపీ సోషల్ మీడియా యాక్టివిస్ట్ పాలేటీ- కృష్ణవేణి హైదరాబాద్‌లో అరెస్ట్ అయ్యారు. పల్నాడు జిల్లా దాచేపల్లి పోలీసులు బుధవారం ఆమెను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం పాలేటీ- కృష్ణవేణిని ఎల్బీ నగర్ పోలీస్ స్టేషన్‌కు ఏపీ పోలీసులు తీసుకువెళ్లారు. ఆ తర్వాత ఎల్బీ నగర్ పోలీస్ స్టేషన్ నుంచి దాచేపల్లి పోలీస్ స్టేషన్‌కు పోలీసులు తరలించనున్నారు.

## చంద్రబాబు వైస్రాయ్ హోటల్ రాజకీయం కట్టిపెట్టాలి

### బలం లేకున్నా జివిఎంసిలో అవిశ్వాస తీర్మానం

### మండిపడ్డ గుడివాడ అమర్‌నాథ్



**విశాఖపట్నం,(క్రైమ్ మిర్రర్):** జీవీఎంసీలో బలం లేకపోయినా అవిశ్వాస తీర్మానాన్ని కూటమి నేతలు పెట్టారని మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ అన్నారు. బీసీ మహిళను మేయర్ పీఠం నుంచి దించే ప్రయత్నం చేస్తున్నారు అని మండిపడ్డారు. వైఎస్సాఆర్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లపై గత నెల రోజుల నుంచి బెదిరింపులు, దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. వైసీపీ కార్పొరేటర్లకు విప్ జారీ చేస్తున్నాం.. ఈ నెల 19వ తేదీన జరిగే అవిశ్వాస తీర్మానంలో ఎవరు పాల్గొనకూడదని వెల్లడించారు. అవిశ్వాస తీర్మానం వీగిపోయుదుకు సరిపడ బలం మాకు ఉంది.. వైస్రాయ్ హోటల్ రాజకీయాలకు చంద్రబాబు స్వస్తి పలకాలి అని వైసీపీ నేత గుడివాడ అమర్‌నాథ్ చెప్పుకొచ్చారు. విశాఖ మేయర్ హరి వెంకట కుమారి మాట్లాడుతూ.. మహిళల మీద గౌరవంతో వైఎస్ జగన్ మేయర్ గా నాకు అవకాశం కల్పించారు.. బీసీ జనరల్ అయినా సరే యాదవ మహిళకు మేయర్ గా అవకాశం ఇచ్చారు.. యాదవులకు వైఎస్ జగన్ పెద్దపీట వేశారని పేర్కొన్నారు. యాదవుల కోరిక మేరకు భవన నిర్మాణం కోసం 50 సెంట్లు- స్థలాన్ని కేటాయించారు.. కీలకమైన పదవులు యాదవులకు కట్టబెట్టారు.. కుట్ర కుతంత్రాలతో యాదవ వర్గానికి చెందిన మహిళను పదవి నుంచి దించేయాలని చూడడం ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించింది. యాదవుల కన్నీరు మంచిది కాదంటూ గతంలో ఎమ్మెల్యే వంశీ చెప్పారు.. ఇప్పుడు యాదవుల కన్నీరు వంశీకి కనిపించడం లేదా అని కృశ్చన్ చేసింది. సోదర సమానులైన పల్లా శ్రీనివాస్, వంశీ అవిశ్వాసాన్ని ప్రోత్సహించడం ఎంత వరకు సమంజసం అపి హరి వెంకట కుమారి పేర్కొన్నారు.

## వరుసగా రెండోరోజూ ఈడి విచారణకు వాద్రా

### భర్త వెంట వచ్చిన ప్రియాంక గాంధీ

**న్యూఢిల్లీ,(క్రైమ్ మిర్రర్):** హరియాణా భూ ఒప్పందానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసు విచారణలో భాగంగా రాబర్ట్ వాద్రా వరుసగా రెండోరోజు ఇడి ముందు హాజరయ్యారు. ఇది కక్షపూరిత కేసని అన్నారు. ఎప్పుడో పాత కేసులో మళ్లీ ఇప్పుడు విచారణ ఏమిటని ప్రశ్నించారు. రాబర్ట్ వాద్రా బుధవారం మరోసారి ఈడీ కార్యాలయానికి వచ్చారు. ఈసందర్భంగా ఆయన వెంట ప్రియాంక కూడా ఉన్నారు.ఈ కేసుకు సంబంధించి వాద్రాకు ఈడీ మంగళవారం నోటీసులు జారీ చేసి తమముందు హాజరుకావాలని ఆదేశించిన సంగతి తెలిసిందే. నోటీసులు అందిన అనంతరం ఆయన నడుచుకుంటూ కార్యాలయానికి వెళ్లారు. దాదాపు ఐదు గంటల పాటు- ఆయన వాంగ్మూలాన్ని రికార్డు చేయగా.. బుధవారం కూడా హాజరుకావాలని ఆదేశించారు. ఈక్రమంలోనే ఆయన తాజాగా ఈడీ కార్యాలయానికి వచ్చారు. ఆయన వెంట ప్రియాంక కూడా ఉన్నారు. ఈసందర్భంగా వాద్రా లోపలికి వెళుతుండగా ప్రియాంక ఆలింగనం చేసుకున్నారు. దీనికి సంబంధించిన దృశ్యాలు ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్నాయి. ప్రస్తుతం వాద్రాను అధికారులు విచారిస్తున్నారు. ప్రియాంక కార్యాలయంలోని వెయిటింగ్ రూమ్‌లో ఉన్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. ఇదిలాఉండగా.. విచారణకు హాజరయ్యే సమయంలో వాద్రా ఓ వార్తాసంస్థతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. 'ఇది చాలా దురదృష్టకరం. ప్రభుత్వ తప్పిదాలను బయటకు చెప్పేవారిపై ఈడీతో సహా ఇతర ఏజెన్సీలు దాడులు చేస్తున్నాయి. దీన్ని దేశంలోని ప్రతిఒక్కరూ గమనిస్తున్నారు. ఈ ఏజెన్సీలపై ప్రజలకు విశ్వాసం సన్నగిల్లుతోంది. అసలు సమస్యల నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకే ఇలా చేస్తున్నారు. నాపై చేస్తున్న తప్పుడు ఆరోపణలకు వ్యతిరేకంగా నేను పోరాటం చేస్తున్నా. అందుకే ఇది జరిగింది. ప్రజలు నాతో ఉన్నారు. వారు నన్ను రాజకీయాల్లో చూడాలను కుంటున్నారని వాద్రా పేర్కొన్నారు. ఈడీ ప్రకారం.. వాద్రా కంపెనీ 2008 ఫిబ్రవరిలో గుర్గావ్‌లోని షికోపూర్‌లో 3.5 ఎకరాల స్థలాన్ని ఓంకారేశ్వర్ ప్రాపర్టీ నుంచి కొనుగోలు చేసింది. దీని విలువ రూ.7.5 కోట్లు-. ఆ తర్వాత వాద్రా కంపెనీ ఆ భూమిని రియల్ ఎస్టేట్ కంపెనీ అయిన డీఎల్ఎఫ్‌కు రూ.58 కోట్లకు విక్రయించింది. డీఎల్ఎఫ్‌కు రూ.58 కోట్ల భారీ లాభంతో విక్రయించడంతో మనీలాండరింగ్ ఆరోపణలు వచ్చాయి. ఈనేపథ్యంలో ఈడీ విచారణ జరుపుతోంది.

## కాకానికి వరుస షాక్‌లు

### ప్రధాన అనుచరులు టిడిపిలో చేరిక

**నెల్లూరు,(క్రైమ్ మిర్రర్):** ఉమ్మడి నెల్లూరు జిల్లా సర్వేపల్లి నియోజకవర్గంలో వైసీపీకి కోలుకోలేని దెబ్బ తగిలింది. మాజీమంత్రి కాకాణికి వరుసగా షాక్ మీద షాక్‌లు తుగులుతున్నాయి. ఆయన కేసుల్లో ఇరుక్కుని పరారీలో ఉండడంతో ఆయన అనుచరులు టిడిపిలో చేరుతున్నారు. ఈ నియోజకవర్గంలో మొత్తానికి మొత్తంగా ఖాళీ అవుతోంది. ఈ నియోజకవర్గం నుంచి గత ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిచిన కాకాణి గోవర్ధన్ రెడ్డి.. దగ్గర దగ్గర నెలరోజులుగా పరారీలో ఉన్నారు. అతడి కోసం జిల్లా పోలీసులు గాలిస్తున్నారు. ఆ క్రమంలో హైదరాబాద్,బెంగళురు, చెన్నై తదితర ప్రాంతాల్లో మాజీ మంత్రి కాకాణి కోసం జల్లెడ పడుతున్నారు. అందులోభాగంగా అతడి బంధువులు, స్నేహితుల నివాసాలపై నిఘాను సైతం పెంచారు. ఇక అతడు దేశం విడిచి వెళ్లకొండ లూక్ అవుట్ నోటీసులు కూడా జారీ చేశారు.దీంతో కుటు-ంబ సభ్యులతో ఫోనులో కూడా అందుబాటు-లో లేకుండా కాకాణి తప్పించుకొని తిరుగుతూన్నార. ఈ నేపథ్యంలో సర్వేపల్లి నియోజకవర్గంలో మాజీ మంత్రి కాకాణిపై వైసీపీ లీడర్ నుంచి కేడర్ వరకు ప్రతి ఒక్కరిలో నమ్మకం సన్నగల్లితొంది. దాంతో ఆ పార్టీకి చెందిన వారంతా వైసీపీకి గుడ్ బై చెప్పేసి.. టీడీపీలో చేరేందుకు క్యూ కడుతున్నారు. ఆ క్రమంలో వైసీపీ సీనియర్



నేత అక్కెం సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో దాదాపు 40 కుటుంబాల వారు.. టీడీపీలో బుధవారం చేరారు. వారిలో ముఖ్య నేతలు.. పెదమల్లు శ్రీనివాసులు రెడ్డి,శేషారెడ్డి,రమణారెడ్డి, వెంకటేశ్వర్లు రెడ్డి, శేఖర్ రెడ్డి తదితరులు ఉన్నారు. వారిందరికి స్థానిక ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి.. పార్టీ కండువాలు కప్పి సాధరంగా టీ-డీపీలోకి ఆహ్వానించారు. దీంతో కాకాణికి దెబ్బ మీద దెబ్బ తగులుతోందనే ఓ చర్చ అయితే సర్వేపల్లి నియోజకవర్గంలో సాగుతోంది. ఎందుకంటే.. ఇప్పటికే ఆయనపై కేసులు నమోదయ్యాయి. దీంతో పోలీసులు ప్రత్యేక బృందాలగా ఏర్పాడి.. కాకాణిని గాలిస్తున్నారు. మరోవైపు నియోజకవర్గంలోని కేడరంతా గంపగుత్తగా టీడీపీలో చేరిపోతోంది.

## మంటల్లో కాలిన కంటైనర్

**చిత్తూరు,(క్రైమ్ మిర్రర్):** చిత్తూరు జిల్లా కుప్పంలో మంటలు అంటుకొని కంటైనర్ దగ్ధమైన ఘటన చోటుచేసుకుంది. తమిళనాడు నుంచి కోల్‌కతాకు పాల ఉత్పత్తుల లోడ్‌తో వెళుతున్న కంటైనర్ ఇంజిన్ నుంచి ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. డ్రైవర్, సహాయకుడు అప్రమత్తమై ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నారు. ప్రమాదంపై సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. ఎండల తీవ్రతకు ఇంజిన్‌తో పాటు- ఏసీ కంప్రెసర్‌లో విపరీతమైన వేడి ఏర్పడటంతో మంటలు వ్యాప్తి చెందినట్లు- అగ్నిమాపక సిబ్బంది ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు.

## తిరుమల తులాభారం కానుకల గోల్‌మాల్

### గత వైకాపా హయాంలో కాజేశారు

### టిటిడి సభ్యుడు భాను ప్రకావ్ రెడ్డి ఆరోపణ

**అమరావతి,(క్రైమ్ మిర్రర్):** గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో తిరుమల శ్రీవారి ఆలయంలో భారీ స్కాం జరిగిందని, కోట్లాది రూపాయల తులాభారం కానుకలను ఇంటి దొంగలు కాజేసారని టీటీడీ పాలకమండలి సభ్యుడు భానుప్రకాష్ రెడ్డి ఆరోపించారు. ఈ వ్యవహారంపై నిగ్గు తేల్చాల్సి ఉందన్నారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన ఇక్కడ మీడియాతో మీడియాతో మాట్లాడుతూ.. స్వామి వారికి మొక్కులు చెల్లింపులో భాగంగా భక్తులు వివిధ రూపంలో తులాభారం సమర్పిస్తారని, తులా భారం ద్వారా నిత్యం 10 లక్షల రూపాయలు.. కానుకలను భక్తులు సమర్పిస్తున్నారన్నారు. గత ఐదేళ్ల వైఎస్సార్‌సీపీ పాలనలో కోట్లాది రూపాయల తులా భారం కానుకలను స్వాహా చేశారన్నారు. తులా భారంలో అక్రమాలు జరిగినట్లు విజిలేన్స్ నివేదిక ఇస్తే.. అధికారులు తాత్కాలిక ఉద్యోగులను తొలగించి మిన్నకుండిపోయారని భానుప్రకాష్ రెడ్డి విమర్శించారు. తులా భారంలో అక్రమాలపై విజిలేన్స్ విచారణకు డిమాండ్ చేస్తున్నామన్నారు. శ్రీవారి ఆలయం వద్ద డ్రోన్ ఎగరడం.. నిఘా వైపల్యంగా భావిస్తున్నామన్నారు. భద్రతా సిబ్బంది కొరత వుందని.. సిబ్బందిని కూడా పెంచుతామని ఆయన తెలిపారు. త్వరలోనే యాంటీ డ్రోన్ టెక్నాలజీని తీసుకొస్తామని భానుప్రకాష్ రెడ్డి పేర్కొన్నారు. కాగా తిరుమల శ్రీవారి ఆలయ పరిసర ప్రాంతంలో మంగళవారం డ్రోన్ ఎగరడం కలకలం రేపింది. అత్యంత పవిత్రమైన, భద్రతాపరంగా కీలకమైన ఈ ప్రాంతంలో డ్రోన్ కెమెరాను అధికారులు గుర్తించారు. దీనికి సంబంధించి రాజస్థాన్‌కు చెందిన ఓ యూట్యూబర్‌ను తిరుమల విజిలెన్స్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. రాజస్థాన్‌కు చెందిన యూట్యూబర్ మంగళవారం దాదాపు పది నిమిషాల పాటు- శ్రీవారి ఆలయ పరిసర ప్రాంతాల్లో డ్రోన్ కెమెరాను వినియోగించినట్లు- తెలిసింది. అంతకుముందు, ఉదయం నుంచే ఆ వ్యక్తి తిరుమలలోని వివిధ ప్రదేశాలలో వీడియోలు చిత్రీకరిస్తున్నట్లు విజిలెన్స్ సిబ్బంది గుర్తించారు. డ్రోన్ గగనతలంలో ఎగురుతున్న విషయాన్ని గమనించిన విజిలెన్స్ సిబ్బంది తక్షణమే స్పందించారు. ప్రస్తుతం యూట్యూబర్ ను

## మరోమారు నామినేటెడ్ పోస్టుల భర్తీ

### 30 మార్కెట్ కమిటీలకు ఛైర్మన్ల ప్రకటన

**అమరావతి,(క్రైమ్ మిర్రర్):** ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత.. వరుసగా నామినేటెడ్ పోస్టులను భర్తీ చేస్తూ వస్తున్నారు.. నామినేటెడ్ పోస్టుల్లో సింహ భాగం తెలుగుదేశం పార్టీ నేతలకు.. ఆ తర్వాత జనసేన నేతలకు.. కొన్ని భారతీయ జనతా పార్టీ నేతలకు కేటాయిస్తున్న విషయం విదితమే కాగా.. తాజాగా, 30 మార్కెట్ కమిటీలకు ఛైర్మన్లను ప్రకటించింది. అభ్యర్థుల ఎంపికలో ప్రజాభిప్రాయానికి ప్రాధాన్యత ఇచ్చినట్టుగా నేతలు చెబుతున్నారు.. ప్రకటించిన 30 ఏఎంసీ ఛైర్మన్ల పదవుల్లో 25 టీడీపీ, 4 జనసేన, 1 బీజేపీ నాయకులకు దక్కాయి. త్వరలోనే మిగిలిన మార్కెట్ కమిటీల ఛైర్మన్లను ప్రకటిస్తారని టీడీపీ నేతలు చెబుతున్నారు..

# వచ్చేస్తున్నాయి.. సరికొత్త స్మార్ట్‌ఫోన్‌లు



ప్రస్తుతం ఏప్రిల్ నెల ప్రారంభంలో ఉన్నాం. ఈ నెలలో అనేక స్మార్ట్ ఫోన్లు లాంచ్ కానున్నాయి. ఎంట్రీ లెవల్, మిడ్ రేంజ్ స్మార్ట్‌ఫోన్లతో సహా వివిధ రేంజ్ ధరల్లో శాంసంగ్, ఐక్యూ, వివో, రియల్‌మీ వంటి బ్రాండ్ల నుంచి అద్భుత ఫీచర్లతో సరికొత్త ఫోన్లు విడుదలకు సిద్ధమయ్యాయి. ఆయా ఫోన్‌లకు సంబంధించిన ఫీచర్లు ఇప్పటికే వినియోగదారులను ఆకర్షిస్తున్నాయి. ఏప్రిల్ నెలలో లాంచ్ అవుతున్న కొన్ని స్మార్ట్‌ఫోన్లు.. వాటి ఫీచర్ల గురించి మీ కోసం ఇక్కడ అందిస్తున్నాం.

**రియల్‌మీ నార్జో 80 ప్రో**

ఏప్రిల్ 9న రియల్‌మీ నార్జో 80 ప్రో స్మార్ట్‌ఫోన్‌ను లాంచ్ చేయనుంది. శక్తివంతమైన డైమెన్సిటీ 7400 చిప్సెట్, 6,000 ఎంఏహెచ్ బ్యాటరీ ఈ ఫోన్ ప్రత్యేకత. ఎక్కువ కాలం పనిచేసే అంతరాయం లేని మల్టీటాస్కింగ్ కోరుకునే వినియోగదారులకు ఈ కాంబినేషన్ అనువైన ఎంపికగా చేస్తుంది.

**వివో వీ50ఈ**

ఏప్రిల్ 10న లాంచ్ కానున్న వీ50ఈతో కెమెరా సెంట్రిక్ స్మార్ట్ ఫోన్ల సంప్రదాయాన్ని వివో కొనసాగిస్తోంది. సోనీకి చెందిన ఐఎంఎక్స్ 882 సెన్సార్ కలిగిన ఈ ఫోన్ అసాధారణ ఫోటోగ్రఫీ సామర్థ్యాలను అందిస్తుంది, షట్టర్ బగ్స్, కంటెంట్ క్రియేటర్లకు సరైనదిగా ఉంటుంది.

**ఐక్యూ జెడ్10**

7,300 ఎంఏహెచ్ బ్యాటరీతో ఐక్యూ జెడ్10 స్మార్ట్ ఫోన్ ఏప్రిల్ 11న లాంచ్ కానుంది. స్నాప్ డ్రాగన్ 7ఎస్ జెన్ 3 చిప్ సెట్ తో కూడిన ఈ డివైస్ గేమర్స్, హెవీ డ్యూటీ యూజర్ల కోసం రూపొందించారు.



# రికార్డు స్థాయికి చేరిన పసిడి ధర..

## నయా ట్రెండ్ మొదలైందిగా..! ఇంతకీ అదేంటో ...

అమెరికా-చైనా దేశాల మధ్య సుంకాల యుద్ధం కొనసాగుతున్నది. ఈ క్రమంలో బంగారం ధరలు పతనమయ్యాయి. తాజాగా అంతర్జాతీయ మార్కెట్‌లో 3200 డాలర్లకు చేరింది. ఈ ప్రభావం భారతీయ మార్కెట్లపై సైతం కనిపిస్తున్నది. ముంబయిలో 24 క్యారెట్ల బంగారం శనివారం మధ్యాహ్నం వరకు పది గ్రాములకు రూ.96,600కి చేరగా.. 22 క్యారెట్స్ గోల్డ్ రూ.87,460 వద్ద కొనసాగింది. శుక్రవారంతో పోలిస్తే బంగారం ధర రూ.2వేల వరకు పెరిగిందని మార్కెట్ నిపుణులు పేర్కొంటున్నారు. బంగారం రికార్డు స్థాయి ధర రూ.లక్ష మార్క్‌ని చేరుకునేందుకు కేవలం రూ.4,500 దూరంలో ఉన్నది. ఈ క్రమంలో జవేరి బజార్‌లో రీసైకిల్ చేసిన బంగారం అమ్మకాలు, కొనుగోళ్లు పెరిగాయి. బాంబే బులియన్ అసోసియేషన్ సభ్యుడు, ఆభరణాల వ్యాపారి సంజయ్ కొఠారి మాట్లాడుతూ బంగారం ధర రికార్డు స్థాయిలో ఉందన్నారు. దాంతో ప్రస్తుతానికి ఆభరణాల కొనుగోళ్లు జరగడం లేదని చెప్పారు. పెళ్లిళ్ల సీజన్ కారణంగా 80శాతం మంది వినియోగదారులు రీసైకిల్ చేసిన బంగారాన్ని అంటే.. పాత ఆభరణాలను కొత్తగా తయారు చేయించుకుంటున్నారని చెప్పారు. పాత బంగారాన్ని అమ్మి దాని స్థానంలో కొత్త ఆభరణాలను కొనుగోలు చేస్తున్నట్లు చెప్పారు. కస్టమర్లు బంగారు నాణేలు, గతంలో కొనుగోలు చేసిన బంగారాన్ని విక్రయిస్తూ ఆభరణాలుగా మార్చుకుంటున్నారన్నారు. ఇంత ఎక్కువ ధరలు ఉన్నా.. 5శాతం వరకు కొత్త కొనుగోళ్లు జరుగుతున్నాయన్నారు. ఇందులో అధిక ఆదాయవర్గం మాత్రమే షాపింగ్ చేస్తున్నట్లుగా కనిపిస్తుందని మార్కెట్ వర్గాలు పేర్కొంటున్నాయి. వెండితో చేసిన చిన్న వస్తువులను కొనుగోలు చేస్తున్నారని.. ఇందులో బహుమతులుగా ఇచ్చే కాళ్ల పట్టీలు, తేలికపాటిక వస్తువులకు 10శాతం వరకు డిమాండ్ ఉంటుందని చెప్పారు.బాంబే బులియన్ అసోసియేషన్ జాతీయ ప్రతినిధి కుమార్ జైన్ మాట్లాడుతూ.. ప్రస్తుతానికి, వినియోగదారులు బంగారం కొనడానికి ముందు కొంచెం ఓపికపట్టాలని.. పెట్టుబడి పెట్టాలనుకుంటే సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ (%వాక్షా%) ద్వారా గోల్డ్ ఈటీఎఫ్‌లో పెట్టుబడి పెట్టాలన్నారు. ఎందుకంటే బంగారం ఖరీదైందని.. ప్రస్తుతం దాన్ని భౌతికంగా కాకుండా ప్రణాళికాబద్ధంగా కొనుగోలు చేయాలని చెప్పారు. అమెరికా -చైనా మధ్య పెరుగుతున్న వాణిజ్య ఉద్రిక్తత, సుంకాల ఆందోళనల కారణంగా ఇటీవల కొద్దిరోజులు ధరలు పతనమయ్యాయి. కానీ, తాజాగా అంతర్జాతీయ మార్కెట్‌లో పసిడి ధర రికార్డు స్థాయిలో 3200 డాలర్లకు చేరింది. రాబోయే రోజుల్లోనూ పసిడి, వెండి ధరలు సైతం పెరగడం ఖాయమని మార్కెట్ వర్గాలు పేర్కొంటున్నారు. అనిశ్చితి వాతావరణంలో భౌతికంగా బంగారం కొనుగోలు చేయకుండా.. సురక్షితమైన పెట్టుబడుల్లో ఒకటైన గోల్డ్ ఈటీఎఫ్ ద్వారా పెట్టుబడులను ఎంచుకోవచ్చని మార్కెట్ నిపుణులు సూచిస్తున్నారు.



# తెలంగాణ మార్కెట్లోకి కొత్త ఎలక్ట్రిక్ బైక్స్

హైదరాబాద్: ఎలక్ట్రిక్ మోటర్‌సైకిల్స్ తయారీ సంస్థ ఒబెన్ ఎలక్ట్రిక్ తెలంగాణ మార్కెట్లోకి ప్రవేశించింది. హైదరాబాద్‌లో రెండు, వరంగల్‌లో ఒకటి చొప్పున మొత్తం 3 షోరూమ్‌లను ప్రారంభించింది. వీటిలో సర్వీస్ సెంటర్లు కూడా ఉంటాయి. ఒక్కో కొత్త షోరూమ్‌లో రోర్ ఈజెడ్ వాహనాన్ని కొనుగోలు చేసిన తొలి 30 కస్టమర్లకు కాంప్లిమెంటరీగా బంగారు నాణెం అందిస్తున్నట్లు సీఈవో మధుమిత అగ్రవాల్ తెలిపారు.రోర్ ఈజెడ్ వాహనం ధర రూ. 89,999గా ఉంటుంది. ఒకసారి చార్జ్ చేస్తే 175 కి.మీ. రేంజి ఇస్తుంది. 2026 ఆర్థిక సంవత్సరం ఆఖరు నాటికి 50 నగరాల్లో 100 పైచిలుకు షోరూమ్‌లు, సర్వీస్ సెంటర్లను ప్రారంభించనున్నట్లు వివరించారు. ప్రస్తుతం 35 షోరూమ్‌లు ఉన్నాయి. ఒబెన్ ఎలక్ట్రిక్ దేశవ్యాప్తంగా 15 కొత్త షోరూమ్‌లను ప్రారంభించగా పంజాబ్, గుజరాత్, మధ్యప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో కొత్తగా అడుగు పెట్టింది. దీనితో పాటు ఇప్పటికే ఉన్న మార్కెట్లలో తన పరిధిని బలోపేతం చేసుకుంది. ఢిల్లీ ఎన్‌సీఆర్, మహారాష్ట్ర, కేరళ, ఉత్తర ప్రదేశ్‌లలో కొత్త అవుట్‌లెట్‌లను ప్రారంభించింది.

# దేశీయ మార్కెట్లో ఆస్ట్రియన్ బ్రాండ్ బైక్ లాంచ్: రేటెంతంటే?



కేటీఎం కంపెనీ ఇండియన్ మార్కెట్లో.. 390 ఎండ్యూరో ఆర్ బైక్ లాంచ్ చేసింది. దీని ధర రూ. 3.37 లక్షలు (ఎక్స్ షోరూమ్). ఈ బైక్ డిజైన్, ఫీచర్స్ చాలావరకు ఇప్పటికే మార్కెట్లో అమ్మకానికి ఉన్న కేటీఎం 390 అడ్వెంచర్ మాదిరిగా ఉంటాయి. అయితే దీని ధర స్టాండర్డ్ 390 అడ్వెంచర్ కంటే రూ. 31,000 తక్కువ.కొత్త కేటీఎం 390 ఎండ్యూరో ఆర్.. సస్పెన్షన్ ట్రావెల్, గ్రౌండ్ క్లియరెన్స్ రెండూ కూడా భారతీయ రోడ్లకు అనుకూలంగా ఉంటాయి. కాబట్టి ఇది మంచి రైడింగ్ అనుభూతిని కలిగిస్తుంది. ఇందులోని 399 సీసీ సింగిల్ సిలిండర్ లిక్విడ్ కూల్డ్ ఇంజిన్ 46 హార్స్ పవర్, 39 న్యూటన్ మీటర్ టార్క్ అందిస్తుంది. సింగిల్-పీస్ సీటులోనే విలీనమైన ఫ్యూయెల్ ట్యాంక్ ఇక్కడ చూడవచ్చు. దీని కెపాసిటీ 9 లీటర్లు. ఈ బైక్ ప్రత్యేకింగ్ ఆఫ్ రోడింగ్ ప్రియుల కోసం డిజైన్ చేసినట్లు తెలుస్తోంది. కంపెనీ ఈ బైక్ కోసం బుకింగ్స్ స్వీకరించడం ప్రారంభించింది. డెలివరీలు త్వరలోనే ప్రారంభమవుతాయి.

# సగం కంటే తక్కువ ధరకే ఐఫోన్ 15..



ప్రీమియం ఫోన్‌లలో ఐఫోన్‌కు ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఈ ఫోన్‌ను ఉపయోగించాలని చాలా మందికి ఉంటుంది. అయితే దాని అధిక ధర కారణంగా ఐఫోన్‌ను కొనడం అందరికీ వీలుకాదు. కానీ ఇప్పుడు అతి తక్కువ ధరకు లేటెస్ట్ ఐఫోన్‌ను సొంతం చేసుకునే అవకాశం వచ్చింది.2023లో విడుదలైనప్పటి నుండి యాపిల్ ఐఫోన్ 15.. వివిధ అమెజాన్ డీల్స్ స్థిరంగా లిస్ట్ అవుతూ వస్తోంది. సాధారణంగా ఇచ్చే డిస్కౌంట్లు పెద్దగా వినియోగదారుల దృష్టిని ఆకర్షించనప్పటికీ, ఇప్పటికీ ఆ ఫోన్‌ను కొనుగోలు చేయాలనుకునేవారికి మాత్రం ఈ సారి డీల్ విలువైన అవకాశాన్ని అందిస్తోంది.

**ఐఫోన్ 15 అమెజాన్ డీల్**

రాబోయే ఐఫోన్ 16 సిరీస్‌తో అమెజాన్ ఇప్పుడు ఐఫోన్ 15పై గణనీయమైన ధర తగ్గింపును ప్రవేశపెట్టింది. ఇది గతంలో కంటే మరింత ఆకర్షణీయంగా ఉంది. యాపిల్ ఐఫోన్ 15 (128 జీబీ, బ్లాక్) ప్రస్తుతం అమెజాన్‌లో రూ .79,900 ప్రారంభ ధర, దానిపై 23 శాతం డిస్కౌంట్‌తో రూ.61,400 ధరకు లిస్ట్ అయింది. ఇంకా ఎక్కువ పొదుపు చేయాలనుకునేవారు అమెజాన్ ట్రేడ్-ఇన్ ప్రోగ్రామ్‌ను సద్వినియోగం చేసుకోవచ్చు.ఉదాహరణకు, ఉపయోగించిన పాత ఐఫోన్ 14 ప్లస్ (512 జీబీ) ను మంచి స్థితిలో ఉంటే దాన్ని ఎక్స్ఛేంజ్ చేస్తే రూ .29,500 తగ్గింపు లభిస్తుంది. ఇలా ఐఫోన్ 15 నికర ధర రూ .31,000 కు తగ్గుతుంది. అదనంగా అమెజాన్ పే ఐసీఐసీఐ బ్యాంక్ క్రెడిట్ కార్డును ఉపయోగించి కొనుగోలు చేసిన వినియోగదారులకు రూ .3,070 అదనపు తగ్గింపు లభిస్తుంది. ఇది తుది ధరను కేవలం రూ .28,830 కు తగ్గిస్తుంది.

**ఐఫోన్ 15 స్పెసిఫికేషన్లు, ఫీచర్లు**

ఈ ఫోన్ 6.1 అంగుళాల డిస్‌ప్లేను కలిగి ఉంటుంది. ఇది పింక్, ఎల్లో, గ్రీన్, బ్లూ, బ్లాక్ కలర్ ఆప్షన్లలో లాంచ్ అయింది. యాపిల్ మునుపటి మోడళ్ల డిజైన్ ఉన్నప్పటికీ సాంప్రదాయ నాచ్ కు బదులుగా డైనమిక్ ఐలాండ్ నాచ్ ను ప్రవేశపెట్టింది. ఇది ఐఫోన్ 14 ప్రో మోడళ్లలో మంచి ఆదరణ పొందింది.ఈ మోడల్ లో 48 మెగాపిక్సెల్ ప్రైమరీ కెమెరా సెన్సార్ ఉంది. ఇది పగటిపూట, తక్కువ-కాంతి, పోర్ట్రెయిట్ ఫోటోగ్రఫీకి మెరుగ్గా ఉంటుంది. ఐఫోన్ 15 "ఆల్ డే బ్యాటరీ లైఫ్" కలిగి ఉందని యాపిల్ పేర్కొంది. అయితే వాస్తవ వినియోగంలో ఇది సగటు వినియోగంతో 9 గంటలకు పైగా ఉంటుందని సూచిస్తుంది. ఇందులో యూఎస్‌బీ టైప్-సి ఛార్జింగ్ పోర్ట్ ఉంది. ఇది యాపిల్ ఎ16 బయోనిక్ చిప్ తో పనిచేస్తుంది.

# మారుతున్న ట్రెండ్.. 2025లో ఆ కార్లకే డిమాండ్!



అభివృద్ధి చెందుతున్న భారతదేశంలో చాలామంది సొంతంగా వాహనం కలిగి ఉండాలని భావిస్తున్నారు. ఈ కారణంగానే కార్ల కొనుగోలు చేసే వారి సంఖ్య గణనీయంగా పెరిగింది. 2025 మొదటి త్రైమాసికంలో కార్ల అమ్మకాలకు సంబంధించిన డేటాను యూజ్డ్ కార్ ప్లాట్‌ఫామ్ స్పిన్నీ విడుదల చేసింది. స్పిన్నీ డేటా ప్రకారం.. 2025 మొదటి త్రైమాసికంలో ప్రీ-ఓన్డ్ కార్ మార్కెట్‌లో గణనీయమైన మార్పులను నివేదించింది. అమ్మకాలలో 77 శాతం డిజిటల్ లావాదేవీల ద్వారా జరుగుతున్నాయి. మహిళా కొనుగోలుదారుల సంఖ్య 28 శాతం పెరిగింది. మొదటిసారి కారు కొనుగోలు చేసినవారు 74 శాతం ఉన్నట్లు తెలుస్తోంది. ఆటోమేటిక్ కార్ల అమ్మకాలు 29 శాతం పెరిగినట్లు నివేదికలో వెల్లడించింది.బెంగళూరు, హైదరాబాద్, ఢిల్లీలు, పూణేలలో కార్ల కొనుగోలుదారులు ఎక్కువగా ఉన్నాయి. అంతే కాకుండా మారుతి సుజుకి, హ్యుందాయ్, హోండా బ్రాండ్ కార్లను అధికంగా ఇష్టపడి కొనుగోలు చేస్తున్నారని నివేదిక ద్వారా తెలుస్తోంది. తెలుపు, బూడిద, ఎరుపు రంగు కార్లకే డిమాండ్ ఎక్కువని స్పిన్నీ స్పష్టం చేసింది. డిజిటల్ లావాదేవీలు 2023లో 70 శాతం, 2024లో 75 శాతం ఉండగా 2025 మొదటి త్రైమాసికంలో 77 శాతానికి చేరింది. 25 నుంచి 30 ఏళ్ల వయసున్న వారిలో 57 శాతం మంది లోన్ ద్వారానే కార్లను కొనుగోలు చేస్తున్నట్లు సమాచారం. మహిళా కొనుగోలుదారుల సంఖ్య కూడా పెరుగుతోంది. 2024లో 26 శాతం మంది మహిళా కొనుగోలుదారులు ఉండగా.. 2025 నాటికి వీటి సంఖ్య 28 శాతానికి పెరిగింది.60 శాతం మంది మహిళలు ఆటోమేటిక్ హ్యాచ్‌బ్యాక్‌లను ఇష్టపడుతుంటే.. 18 శాతం మంది కాంపాక్ట్ SUVలను కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపుతున్నట్లు తెలుస్తోంది. లోన్ ద్వారా కార్లను కొనుగోలుచేస్తున్న మహిళలు 27 శాతం ఉన్నారని నివేదికలో వెల్లడైంది. రెనాల్ట్ క్విడ్, హ్యుందాయ్ గ్రాండ్ ఐ10, మారుతి సుజుకి స్విఫ్ట్ వంటి వాహనాలు అధిక ప్రజాదరణ పొందుతుండగా.. కాంపాక్ట్ SUVల విభాగంలో ఫోర్డ్ ఎకోస్పోర్ట్, టాటా నెక్సాన్, హ్యుందాయ్ వెన్యూ ఉన్నాయి. అమ్మకాల్లో 84 శాతం పెట్రోల్ కార్లు, 10 శాతం డీజిల్ కార్లు, 4 శాతం CNG కార్లు, 2 శాతం ఎలక్ట్రిక్ కార్లు ఉన్నట్లు తెలుస్తోంది. టాటా నిక్సన్ ఈవీ విభాగంలో అగ్రస్థానంలో నిలిచింది. సెకండ్ హ్యాండ్ కార్ మార్కెట్ కూడా బాగా అభివృద్ధి చెందితోంది. అంటే కొనుగోలుదారుల్లో చాలామంది సెకండ్ హ్యాండ్ కార్లను కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపుతున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.